సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సోమవారం 15 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 259

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## మహిళా సాధికారతతోనే వికసిత్ భారత్

### మహిళలు అని రంగాల్లో రాణించాలి

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు



మహిళలు విద్యావంతులై, స్వావలంబన సాధించినప్పుడే భారత్ సమ్మిళిత, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు. మహిళా నేతృత్వంలో సాగే అభివృద్ధే 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగతా 2 లో..

### యాచకులు నిర్లక్ష్యంతో మరణిస్తే చర్యలే

- బెగ్గర్ హోమ్‌లు జైళ్లలా ఉండరాదు
- బిచ్చగాళ్ల వసతి గృహాలపై సుప్రీం తీర్పు
- ఆరు నెలల్లో మార్గదర్శకాలు అమలు చేయండి

దేశవ్యాప్తంగా ఉన్న యాచకుల వసతి గృహాలు (బెగ్గర్ హోమ్‌లు) శిక్షా కేంద్రాలుగా కాకుండా, 2 లో

### నేను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదు

**నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రి సుశీలా కర్కీ**

సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో అట్టుడికిన నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు సుశీలా కర్కీ. రాజధాని కాఠ్‌మండూలోని సింగా దర్బార్‌లోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. దీంతో 2 లో

### పాకిస్థాన్‌లో జల విలయం..

- పలు చోట్ల క్లౌడ్ బరస్ట్
- 220 మంది మృతి, వరదల్లో పలువురు

మన దేశంలోనే కాదు.. పక్కనే ఉన్న మన శత్రుదేశాన్ని వరుణుడు ఒదలడం లేదు. ఇప్పటి మన దేశంలో ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్ నేపథ్యంలో కొండ చరియలు 2 లో

### నీట్ పీజీ 2025 కౌన్సెలింగ్ మరింత ఆలస్యం!!

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ఫర్ పోస్ట్ గ్రాడ్యుయేట్2025లో పారదర్శకతకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ మేరకు రెండు వారాల పాటు వాయిదా వేసినట్లు వెల్లడించింది. దీంతో కౌన్సెలింగ్, అడ్మిషన్లకు సంబంధించి వేలాది మంది మెడికల్ అభ్యర్థులు గందరగోళంలో పడిపోయారు. 2 లో



భాగ్యనగరాన్ని ఆదివారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. గంటల వ్యవధిలోనే కురిసిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. ఈ వర్షం కారణంగా వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న విషాద ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు నాలాల్లో కొట్టుకుపోగా, వారిలో ఒకరు మరణించారు. మరో ఇద్దరి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అఫ్జల్‌సాగర్ నాలా ఉద్ధృతంగా ప్రవహించడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ప్రమాదవశాత్తు నాలాలో పడిపోయిన తన మామను రక్షించేందుకు ప్రయత్నించిన అల్లుడు కూడా వరద ప్రవాహానికి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, విపత్తు స్పందన బృందాలు గల్లంతైన మామాఅల్లుళ్ల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి.

# దంచికొడుతున్న వర్షాలు

- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో కొండపోత
- గంటలో 12 సెంటీమీటర్ల రికార్డు స్థాయిలో..
- నగరంలో పలు ప్రాంతాలు జలమయం
- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు!
- చాలాచోట్ల తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు
- గంటల తరబడి నిలిచిన వాహనాలు
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- మరో 3 రోజులు కొనసాగే అవకాశం

పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో మరో మూడు రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. ఆగస్టు నెలలో వర్షాలు తెలంగాణలో పలు జిల్లాల ప్రజలను వణికించాయి. గత రెండు మూడు రోజులనుంచి వరుణుడు ప్రతాపం చూపుతున్నాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. శనివారం నాడు 5 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. 19 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో పలు జిల్లాల్లో మధ్యాహ్నం వరకు ఎండ కనిపించింది. మిగతా 3 లో..

ఆసియా కప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేయగా, 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సూర్య చివర్లో సిక్స్ కొట్టి మ్యాచ్ ను ముగించడం హైలైట్ గా నిలిచింది.

## తోకముడిచిన దాయాది

- పాక్‌పై మరోసారి భారత్ దూకుడు
- 7 వికెట్ల తేడాతో ఘన విజయం
- అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు
- 25 బంతులు మిగిలి ఉండగానే విక్టరీ
- సూర్యకుమార్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్

8 లో



# నేటినుండి కాలేజీలు బంద్

- ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై నిరసన
- టెండర్లపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల చదువుపై లేదా!?
- ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణం
- రెండేళ్లుగా నిధులు విడుదల చేయలేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శ



తెలంగాణలో నేటి నుంచి కాలేజీలు బంద్ కానున్నాయి. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వంతో జరిపిన ఫలించకపోవడంతో కాలేజీల యాజమాన్యాల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 15, నేటి నుంచి ఇంజినీరింగ్, ఇతర వృత్తివిద్యా కాలేజీలు మూతపడనున్నాయి. ఇక ఎల్లుండి నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు బంద్ కానున్నాయి. తమకు 8 వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని.. వెంటనే వెంటనే రూ.1,200కోట్లు విడుదల చేయాలని కళాశాలల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై చర్చించేందుకు ప్రభుత్వం ఆదివానం సాయంత్రం కాలేజీ యాజమాన్యాలను సమావేశానికి పిలిచింది. సోమవారం నుంచి ప్రారంభం కానున్న కళాశాలల బంద్ పిలుపు నేపథ్యంలో ఈ భేటీ కీలకంగా మారింది. మరోవైపు తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, మిగతా 3 లో..



### యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన మాజీ మంత్రి

రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. కొద్దిరోజులుగా యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఎక్కడ చూసినా తెల్లవారు జామునుంచే యూరియా కోసం భారీగా క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి.. మిగతా 2 లో..

# అభ్యర్థి ఎంపిక ఏఐసీసీ నిర్ణయం

- బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి
- నాకు ఎప్పటికప్పుడు నివేదికను అందించాలి
- నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ కసరత్తు!?
- పలురితో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం
- గెలుపే లక్ష్యంగా నేతలకు దిశానిర్దేశం



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, పార్టీ గెలుపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం అనుసరించాల్సిన ప్రణాళికలపై ఆయన పార్టీ ముఖ్య నేతలతో నేడు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ చేర్చాలని, బూత్ స్థాయి నుంచి పటిష్టంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. "నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనే భరోసాను ప్రజలకు కల్పించాలి. అభ్యర్థి ఎవరనేది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నిర్ణయిస్తుంది. కానీ, అభ్యర్థి ఎవరైనా పార్టీని గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మిగతా 3 లో..



## పాకిస్థాన్‌కు వంతపాడుతోన్న కాంగ్రెస్

జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి మద్దతు ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచింది అసోంలో చొరబాటుదారులకు రక్షణ కల్పించింది

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శ**

కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ భద్రతను పణంగా పెట్టి, జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసి కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు కొమ్ముకాసిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని మోదీ ఆరోపించారు. మిగతా 2 లో..

## పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన దినోత్సవ వేడుకలు

- నిజాం నిరంకుశ పాలనపై ప్రదర్శనలు
- గత పదేళ్లుగా కేంద్రమే వేడుకలు నిర్వహిస్తోంది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రత్యేక ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి దారితీసిన చారిత్రక పోరాట ఘట్టాలను, నాటి ప్రజల త్యాగాలను కళ్లకు కట్టేలా ఈ ఫొటో ప్రదర్శనను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి మిగతా 3 లో..

# సంపాదకీయం

## విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరపున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13–17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

## మహిళా సాధికారతతోనే వికసిత్ భారత్

మొదటిపేజీ తరువాయి..

బలమైన పునాది అని ఆయన అన్నారు. ఆకాంక్షించారు. చట్టాలు, విధానాల రూపకల్పనలో మహిళల పాత్ర



తిరుపతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న పార్లమెంటు, రాష్ట్రాల మహిళా సాధికారత కమిటీల జాతీయ సదస్సును ఆయన ఆదివారం ప్రారంభించారు. 'వికసిత్ భారత్ కోసం మహిళా నేతృత్వంలో అభివృద్ధి' అనే ప్రధాన అంశంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతోంది. మహిళల అవసరాలకు తగిన బడ్జెట్ రూపకల్పన, ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా మహిళలను శక్తివంతం చేయడం వంటి కీలక అంశాలపై ఇందులో చర్చిస్తారు. ఈ జాతీయ సదస్సుకు 20కి పైగా రాష్ట్రాల నుంచి చట్టసభల ప్రతినిధులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ, దేశ ప్రగతిలో మహిళా సాధికారత, శిశు సంక్షేమం అనేవి సాధారణ అంశాలు కాదని, అవే దేశానికి పునాదులని నొక్కిచెప్పారు. పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు ప్రతి స్థాయిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆయన పెరిగినప్పుడే వారు చారిత్రకంగా ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించగలరని తెలిపారు. ప్రభుత్వ నిబద్ధతకు 'నారీశక్తి వందన్ అధినియమ్' బిల్లు ఒక చారిత్రక నిదర్శనమని ఓం బిర్లా కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో ఆమోదం పొందిన తొలి బిల్లు ఇదేనని గుర్తుచేశారు. ఈ చట్టం ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే కొత్త తరం మహిళా నాయకులను సిద్ధం చేస్తుందని ఆయన వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు, రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన మాజీ మంత్రి

మొదటిపేజీ తరువాయి..

క్యూలైన్‌లలో చెప్పులు, ఆధార్ కార్డులు ఉంచి యూరియా కోసం.. రోజులతరబడి ఎదురుచూస్తున్నారు రైతులు.. అదిగో ఇదిగో అనడమే తప్ప.. రైతుల అవసరాలకు సరిపడా యూరియా మాత్రం అందడం లేదని.. డిమాండ్ ఉన్నా.. ఆ స్థాయిలో రైతులకు యూరియా ఇవ్వడం లేదని అన్నదాతలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా.. తెలంగాణ రైతులకు యూరియా కష్టాలు అన్నీ ఇన్నీ కావు%ౌ% చిన్న రైతు, పెద్ద రైతు అన్న తేడా లేకుండా అందరూ ఇబ్బందులు పడుతున్నారు. రైతులతోపాటు.. ప్రజాప్రతినిధులకు సైతం యూరియా తిప్పలు తప్పడం లేదు.. తాజాగా.. యూరియా కోసం ఓ మాజీ మంత్రి గంటల తరబడి క్యూలో నిలబడటం చర్చనీయాంశంగా మారింది. యూరియా కోసం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ స్వయంగా క్యూలైన్ లో నిలబడ్డారు.. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలోని గుండ్రాతిమడుగు సొసైటీ దగ్గర చోటుచేసుకుంది.. యూరియా కోసం సత్యావతి రాథోడ్.. పట్టాదారు పాస్ బుక్ తో ఉదయాన్నే రైతులతో కలిసి క్యూలైన్‌లో నిల్చున్నారు. కాగా.. యూరియా కోసం వందలాది మంది రైతులు అక్కడే పడిగాపులు కాస్తున్నారు. వారితో కలిసి మాజీ మంత్రి క్యూలో నిలబడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకున్న ఐదున్నర ఎకరాల భూమికి యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గోస పుచ్చుకుంటున్నాయని మాజీ మంత్రి ఈ సందర్భంగా ఆరోపించారు.



## పాకిస్థాన్‌కు వంతపాడుతోన్న కాంగ్రెస్




మొదటిపేజీ తరువాయి..

"కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం పెట్రేగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, మన సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీసేలా పాకిస్థాన్ వాదనలకు కాంగ్రెస్ వంత పాడింది. మన సైన్యానికి అండగా నిలవాల్సింది పోయి, పాక్ సైన్యానికి మద్దతుగా నిలిచింది" అని ప్రధాని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారి గొంతును కాంగ్రెస్ బలోపేతం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అసోంలోని మరో ప్రాంతమైన గోలాఘాట్‌లో జరిగిన సభలో చొరబాట్ల అంశాన్ని మోదీ ప్రస్తావించారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు రక్షణ కల్పించిందని విమర్శించారు. దీనివల్ల అసోం జనాభా స్వరూపంలో పెను మార్పులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యతిరేక శక్తులను కాపాడటమే కాంగ్రెస్ విధానమని ఆయన ఆరోపించారు. 1962 చైనా యుద్ధం నాటి పరిస్థితులను కూడా మోదీ గుర్తుచేశారు. "అప్పటి ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాల వల్ల చైనా సైనికులు దూసుకువస్తున్నప్పుడు అసోంను, ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఆనాటి నిర్లక్ష్యం మిగిల్చిన గాయాలు అసోం ప్రజల మనసుల్లో ఇంకా పచ్చిగానే ఉన్నాయి" అని మోదీ అన్నారు. అయితే, తమ బీజేపీ ప్రభుత్వం అసోంను చొరబాటుదారుల నుంచి విముక్తం చేసేందుకు కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడేందుకు వారికి భూమి పట్టాలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన వివరించారు.

## పాకిస్థాన్‌లో జల విలయం..

మొదటిపేజీ తరువాయి..

విరిగిపడ్డాయి. తాజాగా పాకిస్థాన్ లో పలు చోట్ల క్లౌడ్ బరస్ట్ జరిగింది. దీంతో పాకిస్తాన్ లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో పలు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో 220 మంది పైగా మృది చెందినట్లు పాకిస్థాన్ ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఈ వరదల్లో పలువురు గాయపడ్డారు. మరికొందరు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా



ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాల దాటికి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ జల విలయంతో ఈ విధ్వంసం జరిగినట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతాల్లో పరిస్థితి భయంకరంగా వుంది. మరణాల సంఖ్య ఊహకు అందనంగా వుంటుందని భయపడుతున్నారు. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు దెబ్బతిన్నాయి. మరికొన్ని నీటితో కొట్టుకుపోయాయి. పలువురు ఇల్లు కోల్పోయి రోడ్డునపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ మొత్తం పర్వతాలు, లోయలు అచ్చం జమ్మూ కాశ్మీర్ పోలీ ఉంటుంది. దీంతో అక్కడ వర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా వరదదాటికి వంతెనలు సైతం కొట్టుకుపోవడంతో బాధితులకు సహాయకచర్యలు అందించడంలో జాప్యం జరుగుతోంది. ఇక పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని బల్టిస్థాన్ హైవే సహా పలు రహదారులు జలదిగ్బంధంలో వున్నాయి. నీరు తగ్గితేగానీ అక్కడి పరిస్థితిని అంచనా వేయలేమంటోంది అక్కడి ప్రభుత్వం .

## నీట్ పీజీ 2025 కౌన్సెలింగ్ మరింత ఆలస్యం!!

మొదటిపేజీ తరువాయి..

నిజానికి ఈ కేసుకు సంబంధించిన విచారణ అక్టోబర్‌లో విచారణ జరగాల్సి ఉంది. అయితే కౌన్సెలింగ్ ఆలస్యం, విధానపరమైన అస్పష్టతపై విద్యార్థుల్లో పెరుగుతున్న ఆందోళనల కారణంగా విచారణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని కోర్టు భావించింది. అందుకే సెప్టెంబర్ 4న, ఆ తర్వాత సెప్టెంబర్ 12న కేసు విచారించడానికి అంగీకరించింది. అయితే పరీక్ష పారదర్శకత అంశంపై స్పష్టత కొరవడడంతో విచారణలను 2 వారాలకు వాయిదా వేసినట్లు కోర్టు తెలిపింది. ఆగస్టు 21న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (%చీదీజుమీ%) జారీ చేసిన దిద్దుబాటు నోటీసును సవాలు చేస్తూ పిటిషనర్లు సుప్రీంకోర్టులో పిటీషన్లు వేశారు. తొలుత %చీదీజుమీ% పూర్తి ప్రశ్నల సెట్, అధికారిక సమాధాన కీని విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కేవలం ప్రశ్న %×ణ% నంబర్‌లను మాత్రమే విడుదల చేయడంపై కొందరు అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. ఈ పద్ధతి తమ సమాధానాలను ఖచ్చితంగా ధృవీకరించకుండా నిరోధిస్తుందని అభ్యర్థులు వాదించారు. ఈ ఫార్మాట్ అపారదర్శకంగా ఉంది. అభ్యర్థులకు న్యాయమైన పరీక్షా ప్రక్రియకు మూలస్తంభమైన పారదర్శకత లోపించేలా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషనర్లు తమ పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయమని కోరడం లేదని, ప్రశ్నలు, ప్రతిస్పందనలు, సరైన సమాధానాలు, ఇచ్చిన మార్కులను సరైన విధంగా బహిర్గతం చేయమని మాత్రమే కోరుతున్నామని అందులో స్పష్టం చేశారు. అయితే అనూహ్యంగా అత్యున్నత న్యాయస్థానం విచారణను 2 వారాలకు వాయిదా వేయడంతో.. నీట్ పీజీ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లపై అనిశ్చితి నెలకొంది. దేశంలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో అడ్మిషన్ల పారదర్శకత, నిర్వహణ రెండింటినీ నిర్ధారించడానికి సకాలంలో తీర్పు అవసరమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## యాచకులు నిర్లక్ష్యంతో మరణిస్తే చర్యలే

మొదటిపేజీ తరువాయి..

గౌరవప్రదమైన పునరావాస కేంద్రాలుగా మారాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇవి జైళ్లను తలపించేలా ఉండకూడదని, నివాసితుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తేల్చిచెప్పింది. ఢిల్లీలోని లంపూర్ బెగ్గర్ హోమ్‌లో కలుషిత నీటి కారణంగా నివాసితులు మరణించిన ఘటనపై విచారణ జరిపిన జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రక ఆదేశాలు జారీ చేసింది. "బెగ్గర్ హోమ్‌ల పాత్ర శిక్షించేలా కాకుండా, బాధితులను కోలుకునేలా చేసి, వారిలో నైపుణ్యాలు పెంచి, తిరిగి సమాజంలో కలిసేలా చేసేదిగా ఉండాలి. 'హోమ్' (ఇల్లు) అనే పదానికే భద్రత, గౌరవం, సంరక్షణ అనే అర్థాలున్నాయి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అధిక



జనాభా, అపరిశుభ్రత, వైద్య సదుపాయాల లేమి వంటి పరిస్థితులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాలరాయడమేనని కోర్టు పేర్కొంది. పేదరికాన్ని నేరంగా చూసే వలసవాద చట్టాల వారసత్వాన్ని విడిచిపెట్టి, సామాజిక న్యాయం అందించే ప్రదేశాలుగా ఈ హోమ్‌లను మార్చాలని సూచించింది. ఈ సందర్భంగా దేశంలోని అన్ని బెగ్గర్ హోమ్‌లకు వర్తించేలా సుప్రీంకోర్టు పలు కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. హోమ్‌లో చేరిన ప్రతి వ్యక్తికీ 24 గంటల్లోగా తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలి. ప్రతినెలా ఆరోగ్య తనిఖీలు చేయడంతో పాటు, అంటువ్యాధులు ప్రబలకుండా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పరిశుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు, కీటకాల నివారణ వంటి చర్యలు చేపట్టాలి. పోషకాహార నిపుణుడి పర్యవేక్షణలో నాణ్యమైన భోజనం అందించాలి. హోమ్‌లలో పరిమితికి మించి జనాభా ఉండకుండా చూడాలి. సరైన గాలి, వెలుతురు ఉండేలా వసతులు కల్పించాలి. నివాసితులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వారికి అర్థమయ్యే భాషలో చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాలి. మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక, సురక్షితమైన వసతులు ఉండాలి. భిక్షాటన చేస్తూ దొరికిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ సంస్థలకు తరలించాలి. హోమ్‌ల పర్యవేక్షణకు కమిటీలను ఏర్పాటు చేయాలి. ఎవరైనా నివాసి నిర్లక్ష్యం కారణంగా మరణిస్తే, వారి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడంతో పాటు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ మార్గదర్శకాలను ఆరు నెల్లోగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. వీటికి సంబంధించి ఒక ఉమ్మడి విధానాన్ని మూడు నెల్లోగా రూపొందించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు సూచించింది. తీర్పు కాపీలను తక్షణమే అమలు చేసేందుకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

## నేను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదు

మొదటిపేజీ తరువాయి..

నేపాల్‌కు తొలి మహిళా ప్రధానిగా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ ఘనత వహించారు. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడిన ఆమె, ఆందోళనల్లో భాగంగా ఆస్తులను ధ్వంసం చేసిన ఘటనపై దర్యాప్తు చేపడతామని స్పష్టం చేశారు. తాను అధికారాన్ని అనుభవించేందుకు రాలేదని తెలిపారు. ఆరు నెలలకు మించి ఈ పదవిలో ఉండబోమని, ఆ తర్వాత కొత్త పార్లమెంట్‌కు బాధ్యతలను అందిస్తామని చెప్పారు. ఈ సమయంలో మీ మద్దతు లేకపోతే విజయం సాధించలేమని అభిప్రాయపడ్డారు. అంతకుముందు శనివారం తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు పార్లమెంటు ఎన్నికలపై అధ్యక్ష కార్యాలయం కీలక ప్రకటన చేసింది. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నూతన



ప్రధాని కార్కీ సిఫార్సు మేరకు దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఇప్పటికే పార్లమెంటును రద్దు చేశారు. నూతన ప్రధాని సుశీలా కార్కీ ఆదివారం కొద్దిమంది మంత్రులతో క్యాబినెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గం కూర్పు విషయమై జెన్–జడ్ ప్రతినిధులతో చర్చిస్తున్నారు. హోం, విదేశాంగ, రక్షణ తదితర శాఖలు ఆమె చేతిలోనే ఉండనున్నట్లు చెబుతున్నారు. ఇటీవలి ఆందోళనల్లో ప్రధానమంత్రి కార్యాలయం దగ్ధమైన నేపథ్యంలో సింగ్ దర్బార్ కాంప్లెక్స్‌లో హోంశాఖ కోసం కొత్తగా నిర్మించిన భవనం నుంచి పాలన కొనసాగించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సుశీలా కర్కి 1952 జూన్ 7న విరాట్‌నగర్‌లో జన్మించారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె, తొలుత ఉపాధ్యాయురాలిగా పని చేశారు. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో ప్రవేశించారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మచ్చలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016లో నేపాల్ సుప్రీంకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అందుకున్నారు. ఫలితంగా నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. తాజా ఉద్యమంలోనూ ఆమె కీలక పాత్ర పోషించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీతో స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

## ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ భాగస్వామ్యం

ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం చేకూరుతుంది
1.5 కోట్లకు పెరిగిన పన్ను చెల్లింపుదారులు
22.08లక్షల కోట్లకు చేరిన జీఎస్టీ వసూళ్లు
పారదర్శక విధానాలతోనే ఇది సాధ్యమైంది
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు. ప్రభుత్వం



తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాంకాలతో సహా వివరించారు. పన్ను వర్గీకరణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గందరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ పెరుగుదల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. తనపై కొందరు విమర్శలు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తన పని అని అంటున్నారని, కానీ తాము దేశం కోసం పనిచేస్తున్నామని ఆమె అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభం నుంచి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు భాగస్వాములుగా ఉన్నారని, అన్ని నిర్ణయాలు సమష్టిగానే తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.

# నేటినుండి కాలేజీలు బంద్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, వేలాది విద్యాసంస్థల మనుగడ ప్రమాదంలో పడిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, ఇది సిగ్గుచేటని ఆయన సుందరీకరణకు రూ. 1.50 లక్షల కోట్లు, ఫ్యూచర్ సిటీకి రూ. 20 వేల కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూ. 25 వేల కోట్ల టెండర్లు పిలిచేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయల టెండర్లపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల చదువుపై ఎందుకు లేదు?" అని హరీశ్ రావు నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, తమ హయాంలో పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయాల్లోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపలేదని గుర్తుచేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రూ. 20 వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో హామీ ఇచ్చి కూడా ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఫీజులు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని హరీశ్ రావు అన్నారు. "అద్దెలు, కరెంట్ బిల్లులు కట్టలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు



విమర్శించారు. హరీశ్ రావు స్పందిస్తూ... "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు మూతపడే దుస్థితి నెలకొంది. సుమారు 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు సైతం వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఫీజు బకాయిల కోసం సోమవారం నుంచి విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. "ఉద్యోగులకు జీతాలు, విద్యార్థులకు ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి, కమిషన్లు వచ్చే ప్రాజెక్టులకు మాత్రం లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నారు? మూసీ సతమతమవుతున్నాయి. మరోవైపు, ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు నిలిపివేస్తుండటంతో వారు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ముఖ్యమంత్రి అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని, యూడైస్ రిపోర్టు ప్రకారం ఈ ఏడాది 47 వేల మంది విద్యార్థులు తగ్గారని ఆయన ఆరోపించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మరో పెద్ద పోరాటానికి సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఖాకీ, ఖద్దర్ రెండూ నాకు సమానమే

- పార్టీ మారినా, భావజాలం మారలేదు
- సరైన దిశలోనే ముందుకు సాగుతా
- బహుజనుల హక్కుల కోసం పోరాడుతా
- కవితకు పూర్తిస్థాయి అవగాహన లేదు
- కాంగ్రెస్, బీజేపీ ప్రభావితం చేస్తున్నాయి
- బీఆర్ఎస్‌లో బహుజనులకు స్థానం
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



తాను పార్టీ మారినా, భావజాలం మాత్రం మారలేదని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఖాకీ, ఖద్దర్ రెండూ తనకు సమానమని, ఏ వేదికలో ఉన్నా సరైన దిశలోనే ముందుకు సాగుతానని తెలిపారు. బహుజన వర్గాల హక్కుల కోసం పోరాటం తన జీవిత లక్ష్యమని, చివరి శ్వాస వరకు అదే దిశగా కృషి చేస్తానని చెప్పారు.తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశగా అడుగులు వేస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. తన ప్రయాణం, తన ఆలోచనలను టీవీ9 తెలుగు మేనేజింగ్ ఎడిటర్ రజినికాంత్ చేసిన క్రాస్ ఫైర్ ఇంటర్వ్యూలో స్పష్టంగా వెల్లడించారు. పోలీస్ ఖాకీ నుంచి రాజకీయ ఖద్దర్ దాకా తన ప్రయాణం గురించి చెబుతూ.. తాను ఎవరి చేతిలోనూ బంధీ కాలేదు, విముక్తుణ్ని అయ్యానన్నారు. కేసీఆర్, కేటీఆర్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు చెప్పారు. %దీ=హా%లో ఎవరూ తనపై పెత్తనం చేయరని, తాను పార్టీ కోసం కాదు, బహుజన వర్గాల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రావడమే కాకుండా, తన సిద్ధాంతాన్ని కొనసాగించడమే తన ప్రధాన లక్ష్యం అని ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. "మొదట్నుంచీ నాది బహుజన నినాదమే. నేను పార్టీ మార్చానేమో గాని భావజాలం మార్చుకోలేదు" అన్నారు. %దీ=హా%లో బహుజన విధానానికి అవకాశం ఉందని, గతంలో ఈ పార్టీ కూడా అణచివేతకు వ్యతిరేకంగానే పుట్టిందని గుర్తుచేశారు. "బహుజన రాజ్యం రావాలంటే దళితులే సీఎం కావాలని లేదు" అని స్పష్టం చేస్తూ.. సమాజంలో సమానత్వమే తన లక్ష్యమన్నారు. %దీ=హా%లో తనకు ఎక్కువ స్వాతంత్ర్యం ఉందని చెప్పారు. %దీ=హా%తో పొత్తు పెట్టుకున్న మరుసటి రోజే రద్దు చేసుకోవాలని %దీూా% పెద్దల నుంచి కబురు వచ్చిందని, అందుకే బయటకు వచ్చినట్లు వివరణ ఇచ్చారు. కవితపై కేసుల గురించి మాట్లాడుతూ%౯ౕ% ఆమెను అకారణంగా జైల్లో పెట్టారని ఆరోపించారు. జైలు జీవితంతో కవిత చాలా కుంగిపోయారని, కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండడం మంచిదని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలు కవితను నడిపిస్తున్నట్లు అనిపిస్తోందని, ఆమె చెప్పిన దాంట్లో సగం మాత్రమే నిజమని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. తాను చూసిన సీఎంలలో కేసీఆర్ చాలా పెద్ద విజనరీ అన్నారు. కేసీఆర్ ఎవరినీ రక్తసంబంధం ఆధారంగా చూడరని, తెలంగాణ ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని స్పష్టం చేశారు. అప్పట్లో కాన్షీరామ్, ఇప్పుడు కేసీఆర్.. ఇద్దరూ గొప్ప లీడర్లు అని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై స్పందిస్తూ.. చట్టప్రకారం దేశభద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేయొచ్చని చెప్పారు. %హా×ు% ఆరోపణలను ప్రూవ్ చేయలేకపోతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ కోసం ఈ డ్రామా ఆడుతోందని విమర్శించారు. స్వేరోస్ ఇంకా యాక్టివ్‌గా ఉందని.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే స్వేరోస్ కోసం వందరెట్లు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిర్పూర్ తనకు ప్రత్యేకమైన ప్రదేశమని, అక్కడి అణచివేతను తొలగించడమే తన ధ్యేయమన్నారు. సీఎం పదవిని ఆశించడం లేదని, పార్టీ ఇచ్చే బాధ్యతలను మాత్రమే నిర్వర్తిస్తానన్నారు. రాజకీయాలు కేవలం పదవుల కోసం కాదని, తన ప్రాణం చివరి వరకూ బహుజన వర్గాల కోసం పోరాడుతానని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. కల్వకుంట్ల కవిత 163 రోజుల జైలు శిక్ష గురించి, తెలంగాణలోని సామాజిక న్యాయం అభివృద్ధిపై చర్చించారు. కవితకు సామాజిక తెలంగాణపై అవగాహన లేదని, సామాజిక విప్లవం కాలానుగుణంగా మెరుగుపడుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో గురుకుల పాఠశాలలు, బీసీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళిత బంధు వంటి ప్రభుత్వ పథకాలను ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కవితను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. కాగా తన వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎక్కడున్నా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. బహుజన సమాజవాది పార్టీ (బిఎస్పీ) లో చేరిన తర్వాత తనకు ఎదురైన అనుభవాలను, తరువాత భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరిన తర్వాత పొందిన స్వేచ్ఛను ప్రస్తావించారు. తాను ఏం మాట్లాడాలనుకున్నా.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా.. ముందుకు వెళ్లే స్వేచ్ఛ %దీ=హా%లో లభించిందన్నారు. బిఎస్పీ కంటే బిఆర్ఎస్ లో బహుజనులకు మంచి స్థానం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

## ఫిన్‌ల్యాండ్ లో శాశ్వత నివాస వీసాలు

ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశం భారతీయులకు ఆహ్వానం పలుకుతోంది. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా పేరుగాంచిన ఫిన్‌లాండ్, భారతీయులకు శాశ్వత నివాసం (పర్మనెంట్ రెసిడెన్సీ) అవకాశాలను అందించేందుకు ముందుకు వచ్చింది. యునైటెడ్ నేషన్స్ వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ ప్రకారం, ఫిన్‌లాండ్ 2025లో కూడా ప్రపంచంలో మొదటి స్థానాన్ని కొనసాగిస్తోంది. ఈ దేశం ఇప్పుడు భారతీయ %×ు% ప్రొఫెషనల్స్, ఇంజనీర్లు, విద్యార్థులు , ఇతర నైపుణ్యాలు కలిగిన వారికి సులభంగా వీసాలను అందిస్తోంది. యూరప్‌లో జీవించాలనుకునే భారతీయులకు గొప్ప అవకాశాన్ని సృష్టిస్తోంది.

ఫిన్‌లాండ్ ప్రభుత్వం ప్రకారం శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని ముఖ్యమైన అర్హతలు తప్పనిసరి. బ్యాచిలర్ డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ లేదా 3-5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. %×ు%, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో నైపుణ్యాలు ముఖ్యం. ఫిన్నిష్ లేదా స్వీడిష్ భాషల్లో ప్రాథమిక స్థాయి (%ూా%2 లెవల్) తెలియాలి. ఇంగ్లీష్ కూడా వచ్చి ఉండాలి. ప్రతి నెల 800 యూరోలు అంటే సుమారు 85,000 రూపాయల సంపాదనా సామర్థ్యం ఉండాలి. కుటుంబ సభ్యులు ఉంటే అదనపు ఆదాయం అవసరం. 18-45 సంవత్సరాల మధ్య వయసు ఉండటం మంచిది, కానీ పరిమితి లేదు. క్రిమినల్ రికార్డు ఉండకూడదు. అలాగే ఆరోగ్యంగా ఉండాలి. ఇదంతా భారతీయుల కోసమే రూపొందించారు. ఫిన్‌లాండ్‌లో %×ు% , టెక్నాలజీ రంగాల్లో భారతీయులకు డిమాండ్ ఉంది. 2024లో ఫిన్‌లాండ్ 5,000 మంది భారతీయులకు వర్క్ వీజాలు జారీ చేసింది. 2025లో ఇది మరింత పెరగనుంది. మొదట వర్క్ లేదా స్టూడెంట్ వీసా తీసుకుని, 2-3 సంవత్సరాల తర్వాత శాశ్వత నివాసానికి మార్చుకోవచ్చు. ఈ పథకం 2025 చివరి వరకు అందుబాటులో ఉంటుంది. ఫిన్‌ల్యాండ్‌లో ఉచిత ఆరోగ్య సేవలు, ఉత్తమ విద్య, సుందరమైన ప్రకృతి నగరాలు ఉంటాయి. హెల్సింకి , టాంపేరే వంటి నగరాల్లో టెక్ జాబ్స్ పుష్కలంగా ఉన్నాయి. సగటు వేతనం 3,500 యూరోలు ఉంటుంది. అంటే సుమారు నెలకు 3 లక్షలు ఉంటుంది.

# దంచికొడుతున్న వర్షాలు



మొదటిపేజీ తరువాయి..

పొడివాతావరణం ఉండటంతో వర్షాలు లేవనుకున్నారు. కానీ ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దట్టమైన మేఘాలు ఆకాశాన్ని కమ్మేశాయి. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. నగరంలోని మియాపూర్, కూకట్ పల్లి, బాలానగర్, మాదాపూర్, కుత్బుల్లాపూర్, బేగంపేట, ఉప్పల్, ఎల్బీనగర్, పంజాగుట్ట, అమీర్ పేట, ఖైరతాబాద్, హయత్ నగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, రంగారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొన్ని గంటలపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్పా ఇండ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. ముఖ్యంగా నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు భారీ వర్షాలతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. వర్షాలు కురవనున్న మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాలను దట్టమైన మేఘాలు కమ్మేస్తున్నాయి. సెంట్రల్ ఏపీ ఇప్పుడు చురుకుగా మారింది. ఏపీ నుంచి ఉపరితల ఆవర్తనం తూర్పు తెలంగాణలోకి కదులుతోంది. దాని ప్రభావంతో తెలంగాణలో శనివారం మధ్యాహ్నం నుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో సాయంత్రం తరువాత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో రైతుల పంట పొలాలు నీట మునిగే అవకాశాలున్నాయి. మూసీ నది, హిమాయత్ సాగర్ జలాశయాలకు వరద కొనసాగుతోంది. అవి ఇదివరకే నిండుకుండలా మారాయని తెలిసిందే. మరోవైపు ఏపీలో నాలుగు రోజులు పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు



చెట్ల కింద, పాత భవనాల కింద తలదాచుకోరాదని సూచించారు. సెప్టెంబర్ 15న ఏపీలోని అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలోనే ఆసిఫ్ నగర్‌లో తీవ్ర విషాదం వెలుగు చూసింది. అఫ్జల్ సాగర్ కాలువాలో పడి ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే, పోలీసులు, అధికారులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరకున్న పోలీసులు గల్లంతైన వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందిన మామ, అల్లుడిగా గుర్తించారు. ఇక గల్లంతైన వారి ఆచూకీ గుర్తించేందుకు రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది. నాలా సరివాహక ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే భారీగా కురిసిన వర్షంతో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్టు తెలుస్తోంది.

ఆదివారం (సెప్టెంబర్ 14న) సాయంత్రం 5 గంటల నాటికి గుంటూరులో 81 మిల్లీ మీటర్లు, పల్నాడు జిల్లా తుర్లపాడులో 54.5 మిల్లీ మీటర్లు, పెద్దకూరపాడులో 40.2 మిల్లీ మీటర్లు, గుంటూరు జిల్లా వంగిపురంలో 39.5 మిల్లీ మీటర్లు, కోనసీమ జిల్లా ముక్కములలో 39 మిల్లీ మీటర్లు చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు. గత మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్రలో పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాదిన పలు రాష్ట్రాలను ఆకస్మిక వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, కాశ్మీర్ సహా పలు రాష్ట్రాల్లో వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల కొండ చరియలు విరిగి పడుతున్నాయి. పలుచోట్ల రోడ్లు బ్లాక్ కావడంతో ప్రయాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కొన్ని రోజులక కిందట యమునా నది ప్రమాదకర స్థితిలో ప్రవహించింది. పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి నేడు నైరుతి రుతుపవనాలు ఉపసంహరించుకున్నాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. సెప్టెంబర్ 17న సాధారణ తేదీకి బదులుగా మూడు రోజుల ముందే సెప్టెంబర్ 14, 2025న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు వెళ్లిపోయాయి. సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో పశ్చిమ రాజస్థాన్‌పై యాంటీ-సైక్లోనిక్ అభివృద్ధి చెందింది. గత వరుసగా 5 రోజులుగా ఈ ప్రాంతంలో వర్షపాతం లేదు. మధ్య ట్రోపోస్పియర్ వరకు ఈ ప్రాంతంలో వాతావరణంలో తేమ తగ్గింది. రెండు, మూడు రోజుల్లో పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా ఉపసంహరించుకోనున్నాయి.

## ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దుస్థితి

### పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి దారుణం
### రేవంత్‌కు దమ్ముంటే రాజీనామా చేయించాలి
### "గద్వాల గర్జన" సభలో కేటీఆర్ డిమాండ్
### బీఆర్ఎస్‌లో భారీగా కాంగ్రెస్ నేతల చేరిక

గద్వాలలో జరిగిన "గద్వాల గర్జన" సభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు. సభలో భారీగా హాజరైన ప్రజల మధ్య మాట్లాడుతూ, రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. కాంగ్రెస్‌లోకి చేరిన పదిమంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి ఉ



పఎన్నికలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. "ప్రజల విశ్వాసాన్ని, ఆశల్ని తుంగలో తొక్కి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మార్చిన ఎమ్మెల్యేలపై ప్రజల కోర్టు తీర్పు తప్పదు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఏ పార్టీకి చెందారో చెప్పలేని దుస్థితిలో ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "పదిమంది ఎమ్మెల్యేలు తమ స్వార్థం కోసం పార్టీ మారారు. వారి లక్ష్యం ప్రజాసేవ కాదు, ఆస్తుల పెంపుదలే. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశాన్ని సుప్రీంకోర్టు కూడా సీరియస్‌గా తీసుకుంటోంది. ఉపఎన్నికలు తప్పవు. ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ అన్నారు.ద్వాల సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు కేటీఆర్. తెలంగాణ ఉద్యమంలో గద్వాల ముందు నడిచింది. కేసీఆర్ నాయకత్వంలో జిల్లా హెూదా, మెడికల్ కాలేజీ, తుమ్మిళ్ల ప్రాజెక్టు వంటి అభివృద్ధి సాధ్యమైందని కేటీఆర్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని మండిపడ్డారు కేటీఆర్, "పేదల కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లానంటారు. అయితే... రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ?. ఆడబిడ్డలకు స్కూటీలు ఎక్కడ?. దళితబంధు 20 లక్షలు ఎక్కడ. బీసీలకు 42% రిజర్వేషన్ హామీ ఏమైంది అని అని వరుస ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతూనే, కాంగ్రెస్ గూటికి చేరడం దారుణం. అది ఓటు వేసిన ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. "యూరియాను బ్లాక్‌లో అమ్ముకునే స్థాయికి కాంగ్రెస్ దిగజారింది. గ్రూప్-1 ఉద్యోగాలు అమ్ముడయ్యాయి. ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ దుర్వినియోగం చేసింది. కాంగ్రెస్‌లో చేరాల్సి వస్తే రైలుకింద తల పెడతా" అన్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇప్పుడు సభకు రాకపోవడం ఏమిటి? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నామని చెబుతూనే, సీఎం రేవంత్ రెడ్డి చెప్పినదానికి కట్టుబడటం ప్రజలను మోసం చేయడమే అని వ్యాఖ్యానించారు. "రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనకబడింది. మళ్లీ యూరియా కష్టాలు, కరెంటు కోతలు తిరిగొచ్చాయి. కేసీఆర్ వేశిన పునాది, తెచ్చిన అభివృద్ధిని కాంగ్రెస్ దెబ్బతీసింది. కరోనా టైంలో కూడా రైతుబంధు అందించింది కేసీఆర్ ప్రభుత్వం. కానీ ఇప్పుడు విద్య, సంక్షేమ రంగాల్లో పూర్తిగా వైఫల్యం చోటుచేసుకుంది. రాష్ట్రంలోని గురుకులాల స్థితిగతులు చూడు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ పరిపాలన విఫలమైంది" అని కేటీఆర్ విమర్శించారు. తుమ్మిళ్ల ప్రాజెక్టును పూర్తి చేసి, ఉమ్మడి పాలమూరు జిల్లాలో 18.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాం. 22 నెలలు అయినా ఇప్పటిదాకా నిర్మాణ పనులను కొనసాగించకుండా గట్టు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పండబెట్టిందని అన్నారు. ఉపఎన్నికలు వస్తే ఎవరి సత్తా ఏమిటో తేలుతుందని.. కానీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు కేటీఆర్. గద్వాల మున్సిపాలిటీపై గులాబీ జెండా కచ్చితంగా ఎగరాలి అని బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# అభ్యర్థి ఎంపిక ఏఐసీసీ నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కూడా ఆయన సూచించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా సమీక్ష నిర్వహించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. కాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కేవలం టికెట్ ఆశించడమే కాకుండా, తాను గెలిస్తే మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన పార్టీ అధిష్ఠానానికి షరతు విధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన అంజన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో తాను పోటీ చేయాలని స్థానిక ప్రజలు బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. "నా ఓటు కూడా ఇక్కడే ఉంది. నేను స్థానికుడిని. గతంలో సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను" అని ఆయన గుర్తుచేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తాను అండగా నిలిచానని, ఇప్పుడు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న తమ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం దక్కలేదని అంజన్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుకే తనకు జూబ్లీహిల్స్ టికెట్‌తో పాటు, గెలిచిన తర్వాత మంత్రి పదవి కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌కు యూత్ కాంగ్రెస్ కోటాలో ఎంపీగా అవకాశం కల్పించారని, అతడు నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేశాడని చెప్పారు. మరోవైపు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అధిష్ఠానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ నుంచి తనకు ఇంకా ఎలాంటి నోటీసులు అందలేదని ఆయన తెలిపారు. నోటీసులు వచ్చాక అన్ని అంశాలు పరిశీలించి తగిన సమాధానం ఇస్తానని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన దినోత్సవ వేడుకలు

..మొదటిపేజీ తరువాయి

జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వమే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తుచేశారు. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. "నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, వారి ధైర్యసాహసాలు, విమోచన పోరాటాల వెనుక ఉన్న చారిత్రక సత్యాలను నేటి యువతరానికి తెలియజేయాలన్నదే ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశం" అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రదర్శన ద్వారా నాటి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. సెప్టెంబర్ 17న కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాన ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నారు. ఆయనతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. రామచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితర నేతలు పరిశీలించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదర్శనను తిలకించి, పోరాట యోధుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల ద్వారా హైదరాబాద్ విమోచన చరిత్రను ప్రజల ముందుంచి, యువతలో దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు.

## అల్వాల్ కార్పొరేటర్ శాంతి
# శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



**అల్వాల్ సర్కిల్ అక్టోబర్ 14 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యల్లో ముందు ఉండి వాటి సమస్యలు తీర్చాలని తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో దాదాపు అన్ని పనులు పూర్తి చేశామని తెలిపారు ఇంకా ఏమైనా మిగిలి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీలో అర్హులైన వారికి రేషన్ కార్డు రాకపోతే వారి వివరాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపర్తి చంద్రశేఖర్ , నరేందర్ రెడ్డి, సూర్య ప్రకాష్, జార్జ్, రహ్మత్ ఖాన్, ఆరిఫ్, సయ్యద్ సాజిద్, నందిని, మాధవి ,వీణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంటిఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్
# ఎంప్లాయిస్ గెట్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**జీడిమెట్ల సెప్టెంబర్ 14 (సాక్ష్యం న్యూస్)** జీడిమెట్ల లోని ఎం టి ఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ కంపెనీకి గౌరవ అధ్యక్షులుగా ఉన్నందుకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి. మీరు చూపించే ప్రేమ, అనురాగాలు ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరాలు ఎదురైనా నన్ను ఎప్పుడైనా సంప్రదించవచునని, అదేవిధంగా నా అరుంధతి ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎమ్మెల్యే ప్రసంగానికి హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ఎమ్ టి ఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ రాజయ్య, సత్యనారాయణ, కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం

– అధ్యక్షులుగా గండి లింగయ్య గౌడ్





**నర్సంపేట సెప్టెంబర్ 14 (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల నర్సంపేట శాఖ ఎన్నికలు ఆదివారం నర్సంపేటలోని సిటిజన్స్ క్లబ్ లో జరిగాయి. అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ , కార్యదర్శి కోడం ఈశ్వరమూర్తి , ఆర్థిక కార్యదర్శి కుచన శ్రీనివాస్ రావు , అసోసియేట్ ప్రెసిడెంట్ మాచర్ల ఐలుమల్లు గౌడ్ , ఉపాధ్యక్షులు. రామగోని సుధాకర్ గౌడ్ , వీరగోని సక్కుభాయ్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి మేరుగు లక్ష్మణ్ బాబు , సంయుక్త కార్యదర్శి కొలిశెట్టి పూర్ణ చందర్ రావు , ప్రచురణ కార్యదర్శి సట్ల వీరయ్య గౌడ్ , గౌరవ అధ్యక్షులు కుసుమ భద్రయ్య , జిల్లా కౌన్సిలర్స్ నాడెం సాంబయ్య , కందుకూరిరి జనార్దన్ గౌడ్ , బోట్ల కేదారి లు ఎన్నికయ్యారు. నూతన కమిటి పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. ఎలక్షన్ అధికారి గటిక మల్లయ్య , పరిశీలకులు కుసుమ భద్రయ్య, సౌద సత్యనారాయణ లు వ్యవహరించారు.

# పేకాట స్థావరం పై దాడి 08 మంది పై కేసు



**కంగ్టి మండలం సెప్టెంబర్ 14( సాక్ష్యం న్యూస్ )** ఈ రోజు సాయంత్రం కంగ్టి శివారు లో సచిన్ స్వామి పత్తి చేనులో ఉన్న రేకుల షెడ్డు ముందు పేకాట ఆడుతున్నారు అని నమ్మదగిన సమచారం రావడం తో వెంటనే సీఐ ,ఎస్ ఐ,సిబ్బంది రాజ్ కుమార్,సతీష్, సాయికిరణ్ కలిసి రైడ్ చేయగా 07 మంది పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగింది మరియు పేకాట ఆడిస్తున్న సచిన్ స్వామి తో కలిపి 08 మంది పై మరియు వారి వద్ద మొత్తం 47,820/- రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత వారిని కోర్టు లో ప్రవేశ పెట్టడం జరుగుతోంది. మండలంలో ఎవరైనా పేకాట ఆడితే పోలీసు వారికి 8712656760, 8712656734 నంబర్ల కు సమాచారం ఇవ్వండి వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.

# విద్యార్థుల బ్రతుకులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

– పిజు బకాయిల పై ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు

– రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఫీజులు చెల్లించకపోతే విద్యార్థులు చదివేది ఎలా

– కళాశాలలు బందు చేస్తున్న ప్రభుత్వం మౌనం సరికాదు

– ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ సిహెచ్ అశోక్

**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 14( సాక్ష్యం న్యూస్ )** రాష్ట్రంలో 8550 వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మొండి బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఎందుకు ఆడుతుందన్నారు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ అశోక్ తెలియజేశారు పెండింగ్ లో ఉండడంవల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతుందని ఆయన అన్నారు విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి ప్రేమ చూపుతుందని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటాడుతుందని అన్నారు విద్యాశాఖ తన దగ్గర పెట్టుకొని విద్యార్థులకు న్యాయం చేయడానికి ఎందుకు అంత అలసట ఒకవైపు ప్రవేట్ కళాశాలలో బందుకు పిలుపునిచ్చిన మౌనంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు ఇకనైనా ప్రభుత్వం విద్యార్థులపై వివక్షత మాని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకోవాలన్నారు విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాల్సి వస్తుందన్నారు



## మట్టి మనుషులను పోరాట యోధులుగా మార్చింది
# ఎర్ర జెండానే తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే సిపిఐ



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోరాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రకాష్ రావు చరిత్రను బిజెపి నేతలు చెరిపేసినంత మాత్రాన చెరిగిపోదని తెలంగాణ సాయుధ పోరాటం నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు అన్నారు. ఆదివారం సదాశివపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ జిల్లా కార్యదర్శి తాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి ప్రకాష్ రావు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చిన హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పరిపాలనలో ఉందన్నారు. ఇక్కడి ప్రజలను దొరలు, దేశ్ ముఖ్ లు, జమీందా ర్ లు, జాగిర్దార్ లు అనేక రకాల ఇబ్బందులకు గురి చేశారన్నారు. నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని 1947సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ పోరాటానికి సిపిఐ నేతలు రావి నారాయణరెడ్డి, మగ్దూ%శ్% మొయియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐల్లమ్మ, దొడ్డి కొమురయ్య, షోయిబుల్లా ఖాన్, రాజాబ్ అలీ లు పిలుపునిచ్చారని కమ్యూనిస్టులో పోరాటంతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి నేతలు వక్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చరిత్ర కలిగిన సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్, మండల కార్యదర్శి పాండు, పట్టణ కార్యదర్శి అనసూజా, మునిపల్లి మండల కార్యదర్శి గంగమ్మ, సిపిఐ నాయకులు బుజ్జమ్మ, ముస్తఫా, పూలమ్మ, శంకరప్ప, సాధిక్ అలీ, బిపాషా, సంజీవ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మాణం

–ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్









**వరంగల్ సెప్టెంబర్ 14 ( సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మరపురాని ఘట్టమని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్లో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డిల చిత్రపటాలకు సమావేశం పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 మొదలుకొని 1951 వరకు కొనసాగిందని, ఈ పోరాటంలో కమ్యూనిస్టులు నిజాం సర్కార్ కు మరియు నిజాం కు తొత్తులుగా ఉన్న రజాకార్లకు, దేశ్ ముఖ్, మరియు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో అసెంబ్లీ టైగర్ మద్దికాయాల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి లు చేసిన పోరాటం బావి తరాలకు ఆదర్శనీయమని, నేటి యువత అలాంటి గొప్ప కమ్యూనిస్టు ల చరిత్రను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా నిరంకుశ పాలన నుండి సుమారు మూడువేల గ్రామాలు విముక్తిని పొంది కమ్యూనిస్టుల పాలనలోకి వచ్చాయన్నారు. అదేవిధంగా నాలుగు వేల 500 మంది అమరులు అయ్యారని, వారి త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తే, సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాయకులు రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా మాట్లాడడం వారి రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమని, సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు వారికి లేదని అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయడానికి పార్టీ కార్యకర్తలు పోనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, మండల కార్యదర్శులు సంగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి,గాజుల వెంకటయ్య, డివిజన్ కమిటీ సభ్యులు గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి,అనుముల రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ పట్టణ కమిటీని సన్మానించిన గౌడ జర్నలిస్టులు



**నర్సంపేట సెప్టెంబర్ 14( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని నర్సంపేట గౌడ జర్నలిస్టులు సన్మానించారు.గౌడ పట్టణ కమిటీని ఇటీవల ఎన్నుకోగా ఆదివారం పట్టణ గౌడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు,సంఘం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్క గౌడబిడ్డ పాటుపడాలని కోరారు.నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 7 వరకు కంఠమహేశ్వర స్వామి సూరమాంబదేవి,రేణుక ఎల్లమ్మతల్లి జమదగ్ని బోనాల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు.

**గౌడ జర్నలిస్టులకు సన్మానం :**

నర్సంపేట పట్టణ జర్నలిస్టులను నూతనంగా ఎన్నికైన నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గాదగోని సాంబయ్య గౌడ్,ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్,గిరగాని కిరణ్ గౌడ్,డైరెక్టర్లు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,మొగలగాని సురేష్ గౌడ్,వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్,చుక్క రవి గౌడ్,సంఘ సభ్యులు తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్,కోల చరణ్ గౌడ్,జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్,బుర్ర వేణు గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జూలూరి హరిప్రసాద్ గౌడ్,తడుక రమేష్ గౌడ్,వద్లకొండ పవిత్రన్ గౌడ్,వద్లకొండ రాజ్ కుమార్ గౌడ్, కొయ్యడి సనత్ గౌడ్,గోపగాని శోభన్ గౌడ్,బండారి సుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# “ అరుణకుమారి “ సేవలు ఆదర్శప్రాయం : బూదాల గురవయ్య..

– సాంఘిక సంక్షేమ శాఖలో చెరగని ముద్ర అరుణకుమారి: ఆదిమూలపు అనిల్ రాజు లూకా

– ఎస్ డబ్ల్యూ ‘ అరుణకుమారి ‘ బదిలీతో “ జిల్లా అధికారిగా ప్రమోషన్ “

– సాంఘిక సంక్షేమ శాఖలో తనదైన శైలిలో వన్నె తెచ్చిన “ అరుణ కుమారి “ – సహచర ఉద్యోగులు, వివిధ ఎన్జీవోలు ఘనంగా సన్మానించిన వైనం..?



**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** సాంఘిక సంక్షేమ శాఖ మార్కాపురం ఎస్ డబ్ల్యూ ఓ గా విధులు నిర్వహిస్తున్న “ అరుణకుమారి “ కీ రాష్ట్ర ప్రభుత్వం “ భీమవరం “ సాంఘిక సంక్షేమ శాఖ “ జిల్లా అధికారి “ గా పదోన్నతి కల్పించింది.ఈ నేపథ్యంలో భాగంగానే ఆదివారం నాడు మార్కాపురం పట్టణంలో గల సాంఘిక సంక్షేమ శాఖ డివిజన్ కార్యాలయంలో సహచర ఉద్యోగులంతా కలసి స్వచ్ఛందంగా “ అరుణకుమారి “ కి శాలువాలతో మరియు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సహచర ఉద్యోగులు,మరికొందరు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మాట్లాడుతూ “ అరుణ కుమారి “ తన విధి నిర్వహణలో చేపట్టిన అనేక కార్యక్రమాలు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల స్థితిగతులనే డివిజన్ స్థాయిలలో పెనుమార్పు తీసుకువచ్చిందన్నారు.ఈ కార్యక్రమానికి ‘ పెద్దారవీడు ‘ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వార్డెన్ “ యం.వి.దేవసేనకుమార్ “, మరియు ‘ కంభం ‘ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వార్డెన్ “యస్.ప్రసాద్ రావు “ మరియు ‘ దోర్నాల ‘ సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహం వార్డెన్ “ దారా.శ్రీను “ మరియు ‘ త్రిపురాంతకం ‘ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వార్డెన్ “ బూదాల కిరణ్ రాజ్ “ మరియు ‘ ప్రకాశంజిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ‘ “ బూదాల గురవయ్య,మరియు ప్రముఖ న్యాయవాది “ ఆదిమూలపు అనిల్ రాజు లూకా “ తదితరులు పాల్గొన్నారు.ఖ

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**చిట్యాల సెప్టెంబర్ 14(సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా నరసింహారెడ్డి,సుంకరి నరసింహ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గుత్తా నరసింహారెడ్డి లక్ష రూపాయలు,సుంకరి నరసింహ కు 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు,మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,పట్ల జనార్ధన్,జనపాల శ్రీను,పాకాల దినేష్,కురుపటి లింగయ్యా,మర్రి రమేష్,మెడబోయిన శ్రీను,బోయ స్వామి,ఎలిమినేటి హరిప్రసాద్, అనంతల శంకర్,మందుగుల్ల కుమార్,బోయ లక్ష్మయ్య, గంగాపురం వెంకన్న, బోయ రాములు,మర్రి సత్తయ్య, కంబాలపల్లి లింగస్వామి,జనపాల నరసింహ,అంతటి నాగరాజు, మాధగోని వెంకన్న,మాధగోని మహేష్,బొడ్డు యాదయ్య, వసుపుల శంకర్,పాకల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సేవా పక్షం మండల కార్యశాల



**చిట్యాల సెప్టెంబర్ 14(సాక్ష్యం)బీ** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ అన్నారు.చిట్యాల లో బిజెపి మండల అధ్యక్షులు పీక వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాపక్షం మండల కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా పక్షం రోజులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని అన్నారు. అలాగే దివ్యాంగులకు వారి ప్రతిభను గుర్తించి సన్మానం చేయాలని ప్రతి బూత్ లో మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ప్రతి బూత్ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు.పిక వెంకన్న మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పున్న విష్ణు,ఆకుల వెంకన్న,గోపాల్ రెడ్డి, వరికుప్పల నరసింహ,అశోక్, నరేంద్ర చారి,కోటేష్ సాయికిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**చిట్యాల సెప్టెంబర్ 14 (సాక్ష్యం)బీ** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా సిలివేరు శేఖర్,నూతన అధ్యక్షులుగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఇబ్రహీంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షులుగా గుండ్లపల్లి వెంకన్న,కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్,సహాయ కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారులుగా సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను,బెల్లం నవీన్,బొడ్డుపల్లి ఉపేందర్,గూడ శ్రీకాంత్,గణేష్, వరప్రసాద్,గౌరవ సలహాదారులుగా బెల్లం క్రాంతి కుమార్,నిమ్మనగోటి శ్రీనివాసు, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సిలివేరు వెంకన్న,సాయినోజు శివ యదాసు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## దేవాలయ భూముల రక్షణకై

### కలెక్టరేట్ కార్యాలయం ముందు 18న దీక్ష:చేకూరి గణేష్ మాదిగ

**చిట్యాల సెప్టెంబర్ 14(సాక్ష్యం)బీ** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం 102 ఎకరాల దేవాలయ భూమి కలదు ఈ యొక్క భూమిని పరిరక్షించాలని గత కొన్ని నెలలుగా రెవిన్యూ, దేవాదాయ అధికారులకు జిల్లా కలెక్టర్ పలుమార్లు విన్నవించిన జాతీయ రహదారికి ఆనుకొని రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ పరిధిలోని ఏర్పాటు చేయనున్న కాలుష్య పరిశ్రమ మరియు వెంచర్ నిర్మాణానికి అవసరమైన తారు రోడ్డు మార్గాన్ని 100 ఫీట్ల వెడల్పుతో దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు పనులు చేపట్టడం జరుగుతుంది.ఇట్టి పనులను తక్షణమే నిలుపుదల చేసి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ యొక్క భూమికి నాలుగు వైపులా హద్దులు నిర్ణయించి కంచెను ఏర్పాటు చేయాలని కోట్లాది రూపాయల విలువ చేసే భూముల పరిరక్షించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న దేవాదాయ రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్ల తో సెప్టెంబర్ 18 న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు దీక్షను చేయనున్నట్లు ఈ యొక్క దీక్షను పార్టీలకు అతీతంగా ప్రైవేటు వ్యక్తుల వశం కాకుండా కాపాడాలుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని లేనిపక్షంలో రాబోయే ఎలక్షన్లో ఆ వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల దామోదర్, ఎర్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలురవసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం



**చిట్యాల సెప్టెంబర్ 14 (సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో వార్డెన్ కమ్మంపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం వార్డెన్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పించే అనేక సదుపాయాలను ప్రస్తుత గృహాలలో ఉండే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. అనంతరము విద్యార్థులు తల్లిదండ్రులు వసతి గృహంలో మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

– కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ సెప్టెంబర్ 14 (సాక్ష్యం)** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 267 మంది లబ్ధిదారులకు రూ.91,78,500ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని మరణించిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మీ పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఇర్లా సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, తూమాటి నాగిరెడ్డి, రంగారావు, నారపరెడ్డి, శేషు, ఆయా మండలాల అధ్యక్షులు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే: చెరుపల్లి సీతారాములు

– బిజెపి నేతలు చరిత్రను వక్రీకరిస్తున్నారు: జూలకంటి రంగారెడ్డి




**చిట్యాల సెప్టెంబర్ 14(సాక్ష్యం)** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు అన్నారు.నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.భూమి , భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిపిన మహత్తర పోరాటాన్ని మతపరమైన ఘర్షణలు గా బిజెపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు.ఈ పోరాటం లో నాలుగు వేల మంది బలిదానం కాగా,పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయగా,మూడు వేల గ్రామాలకు విముక్తి లభించింది అని అన్నారు.నిజాం రజాకారుల అండ దండలతో దొరలు,భూస్వాములు గ్రామాల ప్రజలపై దోపిడీ, దౌర్జన్యాలు చేశారని చెప్పారు. నిజాం నవాబు,పటేల్ సైన్యం వచ్చిన తరువాత లొంగిపోలేదని, కమ్యూనిస్టు నాయకులతో అన్ని వర్గాల ప్రజలు ఐక్యం గా పోరాడిన ఫలితంగా మెడలు వంచారని,ఈ విషయం బిజెపి నేతలు వక్రీకరించి చరిత్ర మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిపియం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ గుండ్రాంపల్లి చుట్టు పక్కల గ్రామలలో కాశీం రజ్వీ, సయ్యద్ మక్బూల్ అరాచకాలను కమ్యూనిస్టు దళాలు దడ పుట్టించాయని చెప్పారు.ఎర్రజెండా ఎప్పుడు ప్రజల కోసం త్యాగాలు చేస్తుందని చెప్పారు.ముందుగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించగా పార్టీ జెండాను సీతారాములు ఆవిష్కరించారు.అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు,మల్లం మహేష్, జిట్ట సరోజ,పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు లూర్దు మారయ్య,కుమ్మరి శంకర్,అరూరి శ్రీను,కత్తుల లింగస్వామి,ఐతరాజు నర్సింహా,పంది నరేష్, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు రెండు లక్షల స్కాలర్షిప్పుల పంపిణీ

అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్



**కోదాడ సెప్టెంబర్ 14 (సాక్ష్యం** కోదాడ ఆవోప చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు పేర్కొన్నారు. అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక గుడి గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అన్ని దానాల కెల్లా విద్యా దానం గొప్పదన్నారు. కోదాడ అవోపా వారు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రెండు లక్షల రూపాయల స్కాలర్షిప్లను, వైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యానిధి కోసం సుమారు 20 లక్షల నిధిని ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. ఆర్యవైశ్యులలో మెరిట్ కలిగిన పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతి ఆర్యవైశ్యుడు ముందుకు రావాలన్నారు. ఆర్య వైశ్యులు రాజకీయంగా ముందడుగు వేస్తూ ఇతర సామాజిక వర్గాల తో పాటు ప్రత్యేకంగా ఆర్యవైశ్యుల కోసం ఎక్కువగా కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయాలలో చురుకుగా ఉండే ఆర్యవైశ్యులను ఆర్యవైశ్యులందరూ పార్టీలకతీతంగా ప్రోత్సహించాలన్నారు. ఆర్థిక సహాయాన్ని అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించిన వారు తిరిగి పేద ఆర్యవైశ్య విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అవోపా విద్యా నిధికి సహకరించిన దాతలను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నూతనంగా పదవులు పొందిన వారిని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళా మణులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవోపా కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్, కోదాడ అవపా వ్యవస్థాపకులు గోళ్ళ చంద్రయ్య, అవోపా రాష్ట్ర బాధ్యులు కట్టా రవికుమార్, రఘు వంశీ, ఇరుకుల్ల చెన్నకేశవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు, చారుగుండ్ల రాజశేఖర్, మా శెట్టి అనంత రాములు, పోతుగంటి అభిరాం, పైడిమర్రి నారాయణరావు, తూములూరి జనార్ధన్, ఓరుగంటి శ్రీనివాసరావు, కొండ్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురవరంలో త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం



**కోదాడ సెప్టెంబర్ 14 (సాక్ష్యం )**అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఆదివారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా రచించిన ప్రథమ, ద్వితీయ, అంతిమ దైవ గ్రంథాలతో పాటు ఇతర గ్రంథాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా చదివి దేవుడి జ్ఞానం తెలుసుకోవాలని కోరారు. ప్రచారంలో ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, నర్సింహారావు పాల్గొన్నారు.

## అవోపా జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి రమేష్




**కోదాడ సెప్టెంబర్ 14 (సాక్ష్యం )** ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అవోపా సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఇమ్మడి రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక గుడిగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకలలో రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ రమేష్ ను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు. గత సంవత్సరాలుగా కోదాడ అవోపాను సమర్థవంతంగా నిర్వహిస్తున్న రమేష్ను అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ, వృద్ధ వైశ్యులకు పెన్షన్లు తోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రమేష్ జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా కోదాడ పట్టణ అవోపా అధ్యక్షునిగా కందిబండ వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. అధ్యక్షులు ఇరువురిని పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, మిత్రమండలి అభినందించారు.

### ప్రభుత్వ యంత్రాంగం బీసీ మహిళల హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలి

– న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలుగామంజుల ఈశ్వర్ గౌడ్- న్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్.సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభు గౌడ్ ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య మంజుల ఈశ్వర్ గౌడ్ గారిని బీసీ మహిళల హక్కుల పక్షాన పోరాడాలని సంగారెడ్డి జిల్లా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా నియమించడం ఎంతో ఆనందదాయకమని ఇట్టి అవకాశాన్ని సంగారెడ్డి జిల్లా బీసీ మహిళలు అందరూ సంఘటితమై జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో బీసీ మహిళల యొక్క హక్కులను పొందేందుకు నిరంతరం పోరాడాలని, హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాజ్యాంగబద్ధంగా ఏర్పడ్డ నాలుగు శాఖల వారు బీసీ మహిళలకు గౌరవమిచ్చి బీసీ మహిళల హక్కుల సాధనకై ప్రాధాన్యత ఇవ్వాలని పేరుపేరునా కొనియాడారు మరియు బీసీ మహిళల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవ కృష్ణ జన్మాష్టమి సందర్బంగా నేడు అభిషేకాలు, పూజలు



**కోదాడ సెప్టెంబర్ 14 (సాక్ష్యం)** కోదాడ లో స్వయంభూగా వెలసి నిత్య పూజలు అందుకుంటు భక్తుల పాలిట కోరికలుతీర్చుతు కొంగుబంగారంగా వెలసిల్లు తున్న శ్రీ గుంటి రఘునాథ స్వామి కోవెలలో నేడు శ్రీ వైష్ణవ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణ భగవానునికి ఉదయం అభిషేకం అర్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చలపతి ఆదివారం తెలిపారు. సాయంత్రం 6-00 గంటలకు పుర ప్రముఖుల, భక్తుల నడుమ ఉట్లు కొట్టే ఉత్సవం జరుపబడును. స్వామి నివేదన కు ప్రసాదాలు, అలంకరణ కు పుష్పాలు సమర్పించుకోగలరని. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి శ్రీ కృష్ణుని అనుగ్రహనికి పాత్రులు కావాలని కోరారు.

### స్థానిక ఎన్నికల్లో రిపబ్లికన్

## పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను బరిలోకి దింపుతాం

– ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 14( సాక్ష్యం న్యూస్ )** సంగారెడ్డి జిల్లా రానున్న స్థానిక ఎన్నికల్లో %ా×% నుంచి జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ను బరిలోకి దింపుతామని ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ %ా×% రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతామని బీసీలకు 50%, ఎస్సి, ఎస్టీ, మత మైనారిటీ, అగ్రకుల పేదలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ పార్టీ లు పేదలకు అధికారం దూరం చేస్తున్నాయని, ఎన్నికలు అంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాలనీ పేద వర్గాల ను ఎన్నికల్లో పాల్గొనకుండ డబ్బు రాజకీయం ఇక సాగదని అన్నారు. ప్రజల కు సేవ చేసే యువ నాయకులు, సామాజిక సేవకులు, విద్యావంతులు, మేధావులు, ఎన్నికల్లో పోటీలో ఉండాలని కోరారు. ధనవంతులు ఎన్నికల్లో ఓట్లు కొని ప్రజా ధనం లూటి చేస్తున్నారని ఆరోపించారు. సమసమాజం నిర్మాణం కావాలంటే సేవా దృక్పథం కలిగిన వ్యక్తులు ఎన్నికల్లో గెలుపొందాలని, త్వరలో నే అభ్యర్థులను ఎంపిక చేస్తామని అలిగే జీవన్ తెలిపారు.

## తార్నాక డివిజన్ మాలల నూతన కమిటీ ఎన్నిక



సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (సాక్ష్యం) మాలల జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో ఆదివారం తార్నాకలో మాలల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాలల తార్నాక డివిజన్ నూతన అధ్యక్షులుగా మహేష్, జనరల్ సెక్రెటరీ ఎం.రాజు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ పరిధిలో ఉన్న మాల కుల పెద్దలు పాల్గొన్నారని కరుణాకర్ పేర్కొన్నారు.

## యూరియా పంపిణిలో వ్యవసాయ అధికారుల చేతివాటం..?

– బడా రైతులకు ముందస్తు సమాచారం





ఖానాపురం, సెప్టెంబర్ 14 ( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో యూరియా పంపిణిలో వ్యవసాయ అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఎఓ ,ఏఈఓలు కొంతమంది బడా రైతుల వద్ధ అమ్యమ్యాలు పుచ్చుకుని యూరియా వస్తుందని ముందస్తు సమాచారం అందించి టోకెన్లు అందెలా చూస్తున్నట్లు పలు విమర్శలు వినిపిస్తున్నాయి. వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ లో అదివారం అందించే 260 బస్తాల యూరియా కోసం శనివారమే టోకెన్ లు ముందస్తుగా ఇవ్వడం వెనక రహస్యమేమిటని సన్న చిన్న కారు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఖానాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి ,ఖానాపురం ఏఈఓ లు తమకు అనుకూలంగా ఉన్నటువంటి బడా రైతులకు, ముందస్తుగా సమాచారం అందించి యూరియా టోకెన్లు పోందే విదంగా సహాయ సహాకారాలు అందిస్తున్నట్లు తెలిసింది. ఒక్కొక్కరికి నాలుగైదు టోకెన్లు ఇవ్వగా వెనుక వరుసలో నిలబడినటువంటి రైతులకు టోకెన్లు అందకపోయేసరికి శనివారం ఉదయం నుండి రైతు వేదిక వద్ద పడిగాపులు కాస్తున్న రైతులకు నిరాశ ఎదురైంది. చిన్న సన్న కారు రైతులకు ఒక్క బస్తా ఇవ్వకపోయేసరికి ఆదివారం గ్రోమోర్ సెంటర్ వద్ద ఎండలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఎదురైందని పలువురు రైతులు విమర్శించారు. ఇచ్చె ఒకబస్తా యూరియా కోసం ఒకరోజు రైతు వెదిక వద్ధ టోకెన్ కోసం ,మరోకరోజు యూరియా తీసుకునే కేంద్రం వద్ధ లైన్ కట్టాల్సిన పరిస్థితి. ఇలా రైతులను రెండు రోజులు లైన్ లో ఎండనక వాననక రైతులు యూరియా కోసం అరిగోస పడుతున్నారు. యూరియా పంపిణిలో పలు అక్రమాలకు పాల్పడుతూ రైతులను ఇబ్బందిపెడుతున్న స్థానిక వ్యవసాయాధికారులను సస్పెండ్ చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి ఇటివల విలేఖరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు పనితీరుపై రైతులు ,రాజకీయ నాయకులు పలు మార్లు విమర్శలు గుప్పిస్తున్నారంటే వారి పనితీరు ఏలా ఉందో తెలుస్తుంది. అధికారులు మన గ్రోమర్ కోరమాండల్ కంపెనీకి ఫ్రీ పబ్లిసిటీ చేస్తూ, ఎన్ హెచ్ 365 రహదారిపై వాహనదారులకు అసౌకర్యంగా రైతులను లైన్ నిలబెట్టి వాహనల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. యూరియా పంపిణీ వద్ధ కనీసం రైతులకు తాగునీటి సౌకర్యం ,నీడ వసతులు లేవు. రాత్రనక పగలనక లైన్ లో నిలబడుతున్న రైతులకు,మహిళలకు ,వృద్ధులకు అధికారులు కనీస వసతులు కల్పించడం లేదు. రైతులు ప్రమాదభారిన పడితే వారికి వారి కుటుంబాలకు బాధ్యత ఏవరు వహిస్తారు అనేది ప్రశ్నార్ధకంగా మారింది.ముందస్తు టోకెన్ల ఇస్తుండడంతో అదివారం ఖానాపురం రైతు వేదిక వద్ధ టోకెన్ల కోసం లైన్ కట్టి ఎదురుచూస్తూ రైతులు అయోమయానికి గురయ్యారు. యూరియా పంపిణీలో అధికారులు పారదర్శకత పాటించడంలేదని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు.సంబంధిత అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన చిన్న సన్న కారు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించి మండల వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

– ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

– 130 మంది జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు





కల్వకుర్తి, సెప్టెంబర్ 14 సాక్ష్యం జర్నలిస్టుల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి, వెల్దండ, చారగొండ, మండలాలకు చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వన్ మేడి హబ్ సహకారంతో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతమైంది అన్నారు. ఈ క్యాంప్ లో మూడు మండలాలకు చెందిన 130 మంది మీడియా మిత్రులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్ష, క్రియాటినిన్, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, %ఎపొా1ఎ% వంటి డయాగ్నొస్టిక్ టెస్టులు ఉచితంగా చేశారు. అలాగే ఆరోగ్య సమస్యలపై నిపుణుల సలహాలు, సూచనలు, ఆర్గానిక్ హెల్త్ కిట్స్ జర్నలిస్టులకు అందచేశారు. ఈ సందర్భంగా ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో జర్నలిస్టులు పాత్ర కీలకం అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేయడం పై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులకు వారి ఆరోగ్యంపై లేదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు ప్రతినిత్యం పనిచేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టుల ఆరోగ్యం వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేశాం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.జర్నలిస్టులు మాట్లాడుతూ మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేము. మా కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండదన్నారు.



కానీ జర్నలిస్టులు వారి కుటుంబాల ఆరోగ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఐక్యత పౌండేషన్ వన్ మేడి హబ్ సహకారంతో ఈ అవకాశం కల్పించాడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్యాంప్లో వివిధ మండలాల జర్నలిస్టులు, వన్ మేడి హబ్ సభ్యులు సంతోష్, సాయి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రఘు,యాదయ్య, రమేష్ నాయక్, కొండల్, యాదవ్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని

– సాయుధ రైతాంగ ఉద్యమాని వక్రీకరిస్తున్న బిజెపి – చరిత్రను వక్రికరిస్తే ఉద్యమ కారులు చూస్తు ఉరుకోరు – బిజెపి అబద్దాలతో చరిత్రను కప్పిపెట్టలేరు





నారాయణఖేడ్ సెప్టెంబర్ 14( సాక్ష్యం న్యూస్ ) నేడు సిపిఎం పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వార్షికోత్సవ సభను శ్రీనివాస కళాశాలలో సిపిఎం ఏరియా కార్యదర్శి రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం నర్సింలు గారు మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని గుర్తు చేశారు. నైజం, రజాకార్లు, జాగిర్దారులు, జమీందారులకు వ్యతిరేకంగా ఆనాడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండు విముక్తి చేయాలని మహత్తరమైన పోరాటం జరిగిందని గుర్తు చేశారు. ఈ మహత్తరమైన పోరాటంలో నైజాం ప్రభువుకు వ్యతిరేకమైన పోరాటంలో నాలుగువేల మంది ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరుగుతున్న క్రమంలో నైజాం రాజుకు వ్యతిరేకంగా బండి ఎనక బండి గట్టి 16 బండ్లు గట్టి అన్న పాటతో ప్రజానీకాన్ని ఉరుతలిగించి, అధికారాన్ని దూరం చేసిన చరిత్ర కమ్యూనిస్టుల అదే అని అన్నారు.దున్నేవాడికే భూమి అని నినాదం ఆనాడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వనా అనేక పోరాటాలు చేసి 10 లక్షల ఎకరాల భూములను తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పంచడం జరిగిందని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య గారి నాయకత్వాన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న క్రమంలో దొడ్డి కొమరయ్య, వీరనారి చాకలి ఐలమ్మ , బందంగి జాగీర్దార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులు అయ్యారని అన్నారు. అనేకమంది మహిళలను తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అణచివేశారని అన్నారు. ఈ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కానీ ప్రస్తుత పాలకులు చరిత్రను వక్రీకరిస్తున్నారు అని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17న జరిగే విలీనము , విమోచనము పేరుతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఎలాంటి పాత్రలేని పార్టీలు మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ, విడదీసే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ యొక్క పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని గుర్తు చేశారు. ఈ యొక్క చరిత్రను ప్రజలు, కార్మిక వర్గము, మరింత అధ్యయనం చేసి భూమి, ప్రజా సమస్యలు, కార్మిక వర్గ సమస్యలను గుర్తించి పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సతీష్ అరుణ్ రఘు కాన్సిరాం సంతోష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం: ఆదివాసి నేతలు

– ఓయూలో ఆదివాసి 9 తెగల రాష్ట్ర స్థాయి మే ధోమధనం





సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (సాక్ష్యం) ఉస్మానియా యూనివర్శిటీ లో 9 ఆదివాసి తెగలకు చెందిన మేధావులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగాలు, ప్రజాసంఘాలైన తుడుం దెబ్బ, సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన, విద్యార్థి సంఘాలు ఏఎస్ఎఫ్, ఏఎస్ యు, మహిళా చైతన్య శక్తి , ఆధార్ సొసైటీ, ఏఈ డబ్ల్యూసిఎ నాయకుల తో పాటు 9 తెగలకు చెందిన ప్రతినిధాలు జాతి ప్రయోజనాలు అస్థిత్వం కోసం సమావేశమై రానున్న రోజుల్లో నిర్వహి%శీ%చబోయే ఉద్యమ కార్యాచరణ, రాష్ట్ర స్థాయి ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటుపై చర్చించారు. ఈ సమావేశం ఏర్పాటు ఆవశ్యకత, ఉద్యమ కార్యాయాణ ప్రణాళికపై మూడుగా అదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ హట్లాడుతూ చట్టబద్ధత లేని అంశాన్ని, అనగా భారత రాజ్యాంగా ఆర్టికల్ 342(2) ప్రకారం లంబాడి, బంజారా, సుగాలీలను ఎస్టీజాబితాలో కలపలేదని, దీనికి సంబంధించిన పూర్తి అధారాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఆనాడు వేసిన కమిషన్ల రిపోర్టులను శిదారణ చేసుకుని, పారు బీసీ జాబితాలో వున్నారు తప్పితే ఎస్టీ కలపలేదని ఆధార్ సొసైటు, ఏ ఈ డబ్ల్యూ సి ఏ, రాయి సెంటర్ మహిళలు, విద్యార్థులతో 2018 సుప్రీ%శీ% కోర్ట్ లో పిటిషన్ వేయడం ఆగ్గిందన్నారు. ఈ కేసులను అన్ని కలిపి విచారిస్తామని 2 ఎస్ఎల్పీ లుగా గోడ్వానా సంక్షేమ సంఘం, తొమ్మిది మంది మహిళలతో కూడిన సుప్రీంకోర్టు లో అడ్మిట్ అవ్వడం జరిగిందన్నారు.అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన ఆదిలాబాద్ మాజీ ఎంపీ, ఆదివాసీ తెగల ఉద్యమ నేత సోయం బాపు రావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు సుప్రీంకోర్టులో ఇంప్లీఎడ్ కావడాన్ని సహించలేక లంబాడీ సామాజిక వర్గానికి చెందిన సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత దూషణలకు, విమర్శలకు దిగడమే కాకుండా, ఆదివాసిలను రెచ్చగొట్టే విధంగా దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారం కోసం కోర్టుకు ఆదివాసులు వెళ్ళడమే నేరమన్నట్లు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు పెట్టడంతో పాటు గోరు బంజారాలను బెదిరింపు ప్రకటనలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి బెదిరింపు ప్రకటనలను అడ్డుకోవడానికి సుప్రీంకోర్టు నోటీసులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యమైనంత తొందరగా సమర్పించడానికి రాష్ట్రంలోని ఆదివాసీలందరు ఐక్యంతో ప్రజాస్వామ్య యుతంగా పోరాడడానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.అందులో భాగంగా డిసెంబర్ 9న చలో రాజభవన్ నిర్వహించాలని దానికి ముందస్తుగా ఈ నెల 28న ఛలో భద్రాచలం చలో ఆదిలాబాద్, చలో వరంగల్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆదివాసి తెగల ఉద్యమ నేత మాజీ ఎంపీ సోయా సోయం బాపూరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సొసైటీ రాష్ట్ర నాయకులు గొంది వెంకటరమణ, మెట్ల పాపయ్య, సీతారాములు, భాస్కర రావు, ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, గేడా%శీ% జనార్ధన్, పొడియం బాలరాజు, మడకం శ్రీనివాస్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మైపతి అరుణ్ కుమార్, వెంకటేశ్వర్లు, ముక్తి రాజు, కల్తీ సత్యనారాయణ, గుగ్గేల రామస్వామి, జౌరే కృష్ణ ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు కోన దౌలత్ రావు, ఏఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బట్టు వెంకటేశ్వర్లు, విద్యార్థి నాయకులు గుమ్మడి సుధీర్, లక్ష్మణ్, అజయ్, పాపారావు, ఆదివాసి మహిళా చైతన్య శక్తి నాయకురాలు ఊకే సులోచన, పూసం వెంకటలక్ష్మి,కొలారా, లోటి అందు నాయక పోడ్,చెంచు, పర్ధన్,కొండ రెడ్డి, తోపాటు వివిధ సంఘాలకు చెందిన భాస్కర్, కుడిమోద తిరుపతి, విష్ణు ముకాడే, నిమ్మల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సోయం గోవర్ధన్, దస్తు,కేశవ్, మెడికల్ డిపార్ట్మెంట్ కాదం వెంకటేశ్వర్లు, దళపతిల సంఘం నాయకులు కూర్యం నాగేశ్వరరావు, పోలేచబోయిన కృష్ణయ్య, కోయదొరల అభ్యుదయ సంఘం ఇప్ప సోయ్య దొర, ఆదివాసి అడ్వకేట్ అసోసియేషన్ సోడే వెంకటేశ్వర్లు, ఏ ఎస్ వి కాలేటి పవన్ కుమార్, బీఎఎస్ కమిటీ అధ్యక్షులు పురం కృష్ణదుర్గ తో పాటుపలువురు పాల్గొన్నారు.

## చట్టసభల్లోనూ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందే: "పాశం వెంకటేశ్వర్లు యాదవ్"

– బీసీల వ్యతిరేకి చంద్రబాబు సర్కార్: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

– 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిది: రఘువీరారెడ్డి



ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం ఆంధ్రప్రదేశ్‌లో కులగణన అంశం పై తెరపైకొచ్చింది. తెలంగాణలో కులగణన పూర్తి చేసి వివరాలను వెల్లడించడంతో ఏపీలో కూడా కులగణన చేపట్టాలనే డిమాండ్ పెరుగుతోంది.దీని పై ఆదివారం నాడు విజయవాడ శ్రీరామ్ కన్వెన్షన్ లో " జనగణనలో బీసీల కులగణన ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన తరవాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలంటూ " బీసీ సంఘాలు,రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం " చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా " సి.పి.ఐ.రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ " మరియు కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ పిసిసి సభ్యులు " రఘువీరారెడ్డి " మరియు సమాజ్ వాదీ జాతీయ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు " పాశం వెంకటేశ్వర్లు యాదవ్ " లు పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమానికి బీసీ కళాకారులు బీసీలు చేపట్టిన ఉద్యమాలలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనలను నృత్య నాటక ప్రదర్శనలతో రౌండ్ టేబుల్ సమావేశానికి వన్నె తెచ్చారు.తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కులగణన చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని,సీఎం చంద్రబాబును ఆయన డిమాండ్ చేశారు.అనంతరం మరో ముఖ్య అతిథి భారత కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని,అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని,దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాల పై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం ద్వారా ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వాలు ఇటీవల కాలంలో బీహార్లోనూ,తెలంగాణలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్లో బీసీ కులగణన చేపట్టిన తరువాతన్నే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. చివరగా సమాజ్ వాదీ జాతీయ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు " పాశం.వెంకటేశ్వర్లు యాదవ్ " మాట్లాడుతూ గతంలోనే కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జనగణలలో కుల గణన చేపట్టాలని,కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అంతేగాకుండా వాస్తవానికి భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లి జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకర ఆయన పేర్కొన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాలలోని అధికార ప్రభుత్వాలు ప్రకటించే ప్రతి నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు పోస్టులలో కూడా బీసీలకు 50%రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ఎన్డీఏ, చంద్రబాబు సర్కార్ కు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ సంఘాల నేతలు అంబటి రామకృష్ణ,కొరివి వినయ్ కుమార్,తులసి దాస్,కేసన శంకర్ రావు గౌడ్ ,క్రాంతి కుమార్ యాదవ్,స్థానిక సంస్థల ఆర్జెడి శ్రీనివాస్, వాసు,సమాజ్ వాదీ జాతీయ పార్టీ నాయకులు " నజీర్ " మరియు " కళ్యాణ్ కుమార్ " మరియు" పావులూరి హనుమంతరావు,బీసీ ఉద్యమ సంఘాల మేధావులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## కోచ్ టి దిలీప్ కొత్త ఫీల్డింగ్ డ్రిల్

ఆసియా కప్ 2025లో పాకిస్తాన్‌తో జరగబోయే కీలక మ్యాచ్ కోసం భారత క్రికెట్ జట్టు కొత్త ఫీల్డింగ్ వ్యూహాన్ని అమలు చేయనుంది. ఈ వ్యూహం పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌లకు సవాల్‌గా మారుతుందని భావిస్తున్నారు. మైదానంలో ఖాళీలను తగ్గించుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ కొత్త ఫీల్డింగ్ డ్రిల్ ను ప్రవేశపెట్టారని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక తెలిపింది. బ్యాటింగ్ నెట్స్ కు దూరంగా గోల్ పోస్ట్ పరిమాణంలో భద్రతా వల ఉన్న గోల్ కీపర్ డ్రిల్ లాంటిదని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ డ్రిల్ లో కొత్త బంతులు ఉంటాయి. ఎందుకంటే, అవి వేగంగా ప్రయాణిస్తాయి. ప్రతి క్రీడాకారుడు ఐదు క్యాచ్ ల రెండు సెట్లను పూర్తి చేస్తూ తమ లక్ష్యాన్ని కాపాడుకోవాలి. ఈ డ్రిల్ లో ఆటగాళ్ళు గార్డ్ లను మార్చుకుంటూనే ఉన్నారు. హార్దిక్ పాండ్యా ఒక మిస్ తో, తరువాత ఒక బ్లైండర్ తో ఈ డ్రిల్ ను ప్రారంభించాడు. హార్దిక్ తన కోటాను పూర్తి చేయడానికి మరో అద్భుతమైన క్యాచ్ తీసుకున్నాడు. అతని ప్రయత్నం శివం దుబేను కూడా ఆకట్టుకుంది. శుభ్‌మాన్ గిల్, రింకు సింగ్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. గిల్ నాలుగు పూర్తి స్థాయి క్యాచ్‌లు పట్టాడు. ఫీల్డింగ్ కోచ్ నుంచి ప్రశంసలు కూడా పొందాడు. రింకు తన మొదటి సెట్‌లో ఇబ్బంది పడ్డాడు. కానీ, రెండవ సెట్‌లో గిల్ సహాయంతో తిరిగి పుంజుకున్నాడు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఇద్దరూ తమ తమ ప్రయత్నాలలో చాలా ఆకట్టుకున్నారు. ప్రాక్టీస్ లో జట్టును రెండు గ్రూపులుగా విభజించారు. వారికి మూడు లక్ష్యాలను చేధించడానికి ఛాన్స్ ఇచ్చారు. లక్ష్యాన్ని చేధించిన మొదటి వ్యక్తి శివం దుబే అయినప్పటికీ, చివరికి డ్రిల్ గెలిచింది రింకు. ఆ తరువాత ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ అతనికి పతకాన్ని ప్రదానం చేశాడు. అంతకుముందు, భారత కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లె రౌక్స్ బ్రోంకో టెస్ట్ గురించి మాట్లాడారు.బీసీసీఐ వీడియోలో రౌక్స్ మాట్లాడుతూ, "ఈరోజు మేం చేసిన పరుగు బ్రోంకో పరుగు. ఇది కొత్త పరుగు లేదా కొలత కాదు. ఇది వివిధ క్రీడా కోడ్‌లలో సంవత్సరాలుగా ఉంది. ఇది మేం జట్టు వాతావరణంలో తాజాగా ప్రవేశపెట్టాం. ఇది రెండు రెట్లు ఉపయోగపడుతుంది. "ఇది ఒక ఫీల్డ్ టెస్ట్. మేం దీన్ని ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రదేశంలోనైనా, ఏ మైదానంలోనైనా చేయవచ్చు. ఇది ఆటగాళ్లు కొన్నిసార్లు తమను తాము అంచనా వేసుకోవడానికి అనుమతిస్తుంది. కాబట్టి ఇది చాలా క్రియాత్మక పరీక్ష, ఏ ప్రదేశంలోనైనా చేయవచ్చు" అని ఆయన జోడించారు.



## బాక్సింగ్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు!

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు లభించాయి. జైస్మీన్ లాంబోరియా, మీనాక్షి హుడా విజేతగా నిలిచారు. ఆదివారం జరిగిన మహిళల 48 కిలోల విభాగం ఫైనల్లో మీనాక్షి హుడా 4–1 తేడాతో కజకిస్థాన్ ప్లేయర్ నజీమ్ కైజైబేపై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి వ్యూహాత్మకంగా ఆడిన మీనాక్షి ప్రత్యర్థిపై క్రమం తప్పకుండా పంచ్‌లు విసిరి.. ఆధిపత్యం చెలాయించింది. ఈ బౌట్లో తన ఎత్తును అడ్వాంటేజ్‌గా మార్చుకుంది. బ్యాక్‌ఫుట్‌పై ఉంటూ ప్రత్యర్థిపై దాడి చేసింది. బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థి పంచ్‌లను కాచుకుని విజయాన్ని సొంతం చేసుకుంది. అంతకుముందు జరిగిన మహిళల 57 కేజీల విభాగంలో జైస్మీన్ లాంబోరియా 4–1 తేడాతో పోలండ్‌కు చెందిన జూలియాను ఓడించింది. మరోవైపు భారత్‌కు చెందిన నుపుర్ షెరోన్(80ం కేజీలు) సిల్వర్ మెడల్ సాధించగా.. పుజారాణి(80 కేజీలు) బ్రాంజ్ మెడల్ గెలిచింది. పురుషుల విభాగంలో ఈ సారి భారత్‌కు ఒక్క పతకం రాలేదు.



2013 తర్వాత పురుషుల విభాగంలో భారత్ ఒక్క పతకం కూడా సాధించకపోవడం ఇదే తొలిసారి.భారత స్టార్ బాక్సర్, తెలుగు తేజం నిఖత్ జరీన్ పోరాటం మాత్రం క్వార్టర్స్‌లోనే ముగిసింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఈ మాజీ ఛాంపియన్ క్వార్టర్ ఫైనల్లో 0–5తో రెండుసార్లు ఒలింపిక్ రజత పతక విజేత బ్యూస్ నాజ్ కకిరోగ్లు (తుర్కియే) చేతిలో చిత్తయింది. దాంతో పతకం లేకుండా నిఖత్ జరీన్ ఇంటిబాట పట్టింది. గతసారి (2023) 50 కిలోలు, అంతకుముందు (2022) 52 కిలోల విభాగాలలో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ ఈసారి 51 కిలోల బరిలో దిగింది.

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ సాధించిన పతకాలు..
మీనాక్షి హుడా(మహిళల 48 కేజీల)– గోల్డ్ మెడల్
జైస్మీన్ లాంబోరియా(మహిళల 57 కేజీలు)– గోల్డ్ మెడల్
నుపుర్ షెరోన్(మహిళల 80ం కేజీలు)– సిల్వర్ మెడల్
పుజారాణి(మహిళల 80 కేజీలు)– సిల్వర్ మెడల్

## విన్నింగ్ కాంబినేషన్ కోసమే అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకోలేదు

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడి

ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో జరుగుతున్న హై ఓల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా టాస్ ఓడింది. కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. పిచ్ స్లో వికెట్‌గా కనిపిస్తుందని, భారీ లక్ష్యాన్ని నమోదు చేయాలనే వ్యూహంతోనే బ్యాటింగ్ ఎంచుకున్నానని వివరణ ఇచ్చాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. గత కొద్ది రోజులుగా మేము మంచి క్రికెట్ ఆడుతున్నాం. ఈ మ్యాచ్ కోసం చాలా ఉత్సాహంగా ఉన్నాం. ఇది స్లో వికెట్‌లా కనిపిస్తోంది.



ముందుగా బ్యాటింగ్ చేసి స్కోర్ బోర్డుపై భారీ లక్ష్యాన్ని ఉంచాలనుకుంటున్నాం. జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం. దాదాపు గత 20 రోజులుగా మేము ఇక్కడే ఉన్నాం. కాబట్టి ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడ్డాం.'అని సల్మాన్ అలీ అఘా చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా బౌలింగ్ ఎంచుకునేవాడినని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో టాస్ ఓడినా తాము కోరుకున్నదే దక్కిందని సంతోషం వ్యక్తం చేశాడు. 'మేము ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. టాస్ ఓడినా మేం కోరుకున్నదే దక్కినందుకు సంతోషంగా ఉంది. గత మ్యాచ్‌లో ఈ పిచ్ పక్కనే ఉన్న వికెట్‌పై ఆడాం. అది మంచి వికెట్. రాత్రి పూట బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. వాతావరణం ఉక్కపోతగా ఉంది కాబట్టి మంచు కురుస్తుందని ఆశిస్తున్నాం. జట్టులో ఎలాంటి మార్పులు లేవు. విన్నింగ్ కాంబినేషన్‌తోనే బరిలోకి దిగుతున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించడంతోనే అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకోలేదనే విషయాన్ని సూర్య పరోక్షంగా తెలిపాడు.

# తోక ముడిచిన పాక్..

## పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం!

## 7 వికెట్ల తేడాతో ఘన విజయం

ఆసియా కప్ 2025లో టీమిండియా జోరు కొనసాగుతోంది. పాకిస్థాన్‌తో ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా బౌలింగ్‌లో సత్తా చాటిన భారత్.. ఆ తర్వాత బ్యాటింగ్‌లో చెలరేగి సునాయస విజయాన్నందుకుంది. బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ సత్తా చాటి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు చేసింది.షాహీన్ షా అఫ్రిది(16 బంతుల్లో 4 సిక్స్‌లతో 33 నాటౌట్) ఒక్కడే దూకుడుగా ఆడగా.. సాహిబ్జాదా ఫర్హాన్(44 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 40) ఆచితూచి ఆడాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(3/18) మూడు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్(2/18), జస్‌ప్రీత్ బుమ్రా(2/28) రెండేసి వికెట్లు పడగొట్టారు. హర్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి చెరో వికెట్ తీసారు. భారత బౌలర్ల ధాటికి ఓ దశలో పాక్ 100 పరుగులైనా చేస్తుందా? అనిపించింది. కానీ షాహీన్ షా అఫ్రిది దూకుడుగా ఆడి పాక్‌కు పోరాడే లక్ష్యాన్ని అందించాడు.అనంతరం భారత్ 15.5 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులు చేసి గెలుపొందింది. సూర్యకుమార్ యాదవ్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 47 నాటౌట్), అభిషేక్ శర్మ(13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31), తిలక్ వర్మ(31 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 31) రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయుబ్(3/35) ఒక్కడే మూడు వికెట్లు తీసాడు.స్వల్ప లక్ష్యచేధనలో టీమిండియాకు అదిరిపోయే ఆరంభం దక్కింది. షాహీన్ షా అఫ్రిది వేసిన తొలి బంతినే బౌండరీకి తరలించిన అభిషేక్ శర్మ.. మరుసటి బంతిని భారీ సిక్సర్‌గా మలిచాడు. సైమ్ అయుబ్ వేసిన మరుసటి ఓవర్‌లో శుభ్‌మన్ గిల్(10)



కూడా వరుసగా రెండు బౌండరీలు బాది జోరు కనబర్చాడు. కానీ అదే జోరులో అతను స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో 22 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. శుభ్‌మన్ గిల్ ఔటైనా.. అభిషేక్ శర్మ తన దూకుడును కొనసాగించాడు.షాహీన్ అఫ్రిది రెండో ఓవర్‌లో ఓ ఫోర్, సిక్స్‌తో 11 పరుగులు పిండుకున్నాడు. సైమ్ అయుబ్ బౌలింగ్‌లోనూ వరుసగా రెండు బౌండరీలు బాదిన అభిషేక్ శర్మ.. మూడో బంతికి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ ఆచితూచి ఆడటంతో పవర్ ప్లేలో భారత్ 2 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు స్లోగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. తిలక్ వర్మ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను మొహమ్మద్ నవాజ్ నేలపాలు చేశాడు. కానీ ఆ మరుసటి ఓవర్‌లో తిలక్ వర్మను సైమ్ అయుబ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 56 పరుగుల



భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శివమ్ దూబే రాగా.. సూర్య క్విక్ సింగిల్స్, డబుల్స్‌తో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సైమ్ అయుబ్ బౌలింగ్‌లో శివమ్ దూబే భారీ సిక్సర్ బాదగా.. సూర్య మరో భారీ సిక్సర్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. కానీ ఈ నిర్ణయం వారికి ప్రతికూలంగా మారింది. పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ముందు 128 పరుగులు లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు మొదటి ఓవర్ నుంచే దారుణమైన పరిస్థితికి వెళ్లిపోయింది. హార్దిక్ పాండ్యా మొదటి ఓవర్లోనే సయీమ్ అయుబ్ ను సున్న పరుగుల వద్ద ఓట్ చేయగా.. ఆ తర్వాత ఓవర్‌లో జస్‌ప్రీత్ బుమ్రా మహ్మద్ హారిస్‌ను పెవిలియన్‌కు పంపించారు. ఈ దెబ్బతో పాకిస్తాన్ జట్టు ఇన్నింగ్స్ మొత్తం కోలుకోలేకపోయింది. కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా కూడా రాణించలేకపోయాడు. పాకిస్థాన్ జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా నుంచి ఓ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌ను ఆశించారు. అయితే సల్మాన్ ఆఘా ఆట తీరు తీవ్ర నిరాశ కలిగించింది. ఒక దశలో సున్నా పరుగుల వద్ద ఎల్బీడబ్ల్యూగా ఔట్ అయినట్లు అంపైర్ ప్రకటించినా.. రివ్యూ తీసుకుని బతికిపోయాడు. కానీ సల్మాన్ పేలవమైన ఫామ్ కొనసాగింది. 12 బంతులు ఆడి కేవలం 3 పరుగులు మాత్రమే చేసి టెస్ట్ మ్యాచ్‌ను తలపించే స్లోగా ఇన్నింగ్స్ ఆడాడు. చివరకు అక్షర్ పటేల్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడగా.. అభిషేక్ శర్మ పట్టిన అద్భుతమైన క్యాచ్‌తో పాక్ కెప్టెన్ ఇన్నింగ్స్ ముగిసింది.ఆసియా కప్ టోర్నమెంట్ లో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా దారుణంగా ఆడుతున్నాడు. ఆయన ఒమన్ తో జరిగిన మొదటి మ్యాచ్‌లో సున్నా పరుగులకు ఔట్ అయ్యాడు. కెప్టెన్‌గా జట్టుకు మార్గనిర్దేశం చేయాల్సిన సల్మాన్ అలీ ఆఘా.. వ్యక్తిగతంగానూ, జట్టుకు కూడా బరువుగా మారారని విమర్శలు వస్తున్నాయి. పాకిస్థాన్ పతనానికి ఆయన పేలవమైన బ్యాటింగ్,బాధ్యరాహిత్యమే ప్రధాన కారణమని తెలుస్తోంది.

## స్టేడియంలోని చాలా కుర్చీలు ఖాళీగా..

భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వేదిక ఏదైనా.. టోర్నీ మరేదైనా దాయాదుల పోరు అంటే యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. సాధారణ క్రికెట్ అభిమాని నుంచి సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖుల వరకు భారత్–పాక్ మ్యాచ్ చూసేందుకు ఆసక్తి కనబరుస్తారు.ఈ హైఓల్టేజ్ మ్యాచ్ టికెట్లకు ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేశ ప్రధానులు రికమెండ్ చేసినా టికెట్లు దొరకని పరిస్థితి ఉంటుంది. కానీ ఆసియా కప్ 2025లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపించింది. దుబాయ్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో ఎన్నడూ లేని విధంగా స్టేడియంలోని చాలా కుర్చీలు ఖాళీగా కనిపించాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ ఘటనలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి క్రమంలో జరుగుతున్న భారత్–పాక్ మ్యాచ్‌కు ఎన్నడూ లేని క్రేజ్ ఉంటుందని నిర్వాహకులు, బ్రాడ్‌కాస్టర్స్ భావించారు. కానీ వారి అంచనాలకు భిన్నంగా పరిస్థితి నెలకొంది. భారత్–పాక్ మ్యాచ్‌ను బాయ్‌కట్ చేయాలనే పిలుపే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ ఘటనల నేపథ్యంలో పాక్‌తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని, క్రికెట్ మ్యాచ్‌లు కూడా ఆడకూడదని మెజార్టీ భారతీయులు కోరుకుంటున్నారు. అప్పట్లో భారత ప్రభుత్వం కూడా రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని, పాకిస్థాన్‌తో ఎలాంటి సంబంధాలు ఉండవని పేర్కొంది. కానీ ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ), ఐసీసీ రూల్స్ ప్రకారమే పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్



ఆడుతుందని, ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడదని తాజాగా వివరణ ఇచ్చింది. కానీ ఈ నిర్ణయంపై భారత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రదాడి బాధితులు ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు సైతం ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని పిలుపునివ్వడంతో పాటు నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టాయి. నెటిజన్లు బాయ్‌కట్ భారత్–పాక్ మ్యాచ్ అనే హ్యాష్ ట్యాగ్‌ను ట్రెండ్ చేశారు.దాంతో ఈ మ్యాచ్ టికెట్లు సేల్ కాలేదని తెలుస్తోంది. నిర్వాహకులు టికెట్ల ధరలు తగ్గించినా.. అభిమానులు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్‌కు భారత సెలెబ్రిటీలు దూరంగా ఉన్నారు. దేశంలో జనాలంతా ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్‌కు హాజరై అనవసరం నెగిటివిటీని మూటగట్టుకోవడం కంటే వెళ్లకపోవడమే మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌కు భారత సెలెబ్రిటీలు పోటెత్తారు. బీసీసీఐ కూడా ఈ మ్యాచ్‌పై పెద్దగా ఆసక్తి కనబర్చలేదు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకపోవడంతో వారి అభిమానులు ఆసక్తి కనబర్చలేదు. దాంతోనే ఈ మ్యాచ్ టికెట్లకు పెద్దగా డిమాండ్ లేకుండా పోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టేడియంలో చాలా సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి.

## భారత మహిళల జట్టు ఘోర పరాజయం

### 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు సన్నాహకంగా ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. ఆదివారం న్యూ ఛండీఘర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో భారత మహిళల జట్టును ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 281 పరుగులు



చేసింది. ఓపెనర్లు ప్రతికా రావల్(94 బంతుల్లో 6 ఫోర్లతో 64), స్మృతి మంధాన(63 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 58)తో పాటు ఫస్ట్ డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్(57 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో సత్తా చాటారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(11), జెమీమా రోడ్రిగ్స్(18) విఫలమైనా.. రిచా ఘోష్(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 25), దీప్తి శర్మ(16 బంతుల్లో 2 ఫోర్లతో 20) దూకుడుగా ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మెగన్ స్కట్(2/45) రెండు వికెట్లు తీయగా.. కిమ్ గార్త్, అన్నేబెల్ సదర్లాండ్, అలనా కింగ్, తహిలా మెక్‌గ్రాత్ చెరో వికెట్ తీసారు.అనంతరం ఆస్ట్రేలియా 44.1 ఓవర్లలో 2 వికెట్లకు 282 పరుగులు చేసి 35 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. ఫోబే లిచ్‌ఫీల్డ్(80 బంతుల్లో 14 ఫోర్లతో 88), బెత్ మూనీ(74 బంతుల్లో 9 ఫోర్లతో 77 నాటౌట్), అన్నబెల్ సదర్లాండ్(51 బంతుల్లో 6 ఫోర్లతో 54 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా చెరో వికెట్ తీయగా.. మిగతా బౌలర్లు ఒక్క వికెట్ తీయలేకపోయారు.
ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 1–0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే బుధవారం జరగనుంది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా మహిళల వన్డే ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే.

# 'బ్యూటీ' చాలా గొప్ప చిత్రంగా నిలుస్తుంది..

## ప్రతీ తల్లిదండ్రులు చూడాల్సిన సినిమా – ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో స్టార్ డైరెక్టర్ మారుతి

అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' మూవీని నిర్మించారు. ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టార్ డైరెక్టర్ మారుతి, ఎస్ కే ఎన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో..

స్టార్ డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ .. 'మా ప్రతీ సినిమా ఆడిందంటే దానికి కారణం ఎస్ కే ఎన్. 'ఈరోజుల్లో' మూవీకి ఎస్ కే ఎన్, శ్రేయాస్ శ్రీనివాస్ సపోర్ట్ చేశారు. ఆ రోజు వాళ్లిద్దరూ లేకుంటే నేను ఈ రోజు ఇక్కడ ఇలా ఉండేవాడ్ని కాదు. సుబ్బు మాకు ఎప్పుడూ క్రైమ్ కథలు చెబుతుండేవారు. కానీ ఓ పాయింట్‌ను సుబ్బు చెప్పాడు. ఆ కథ నాకు నచ్చింది. కానీ మా గ్రూపులో మాత్రం ఎవ్వరూ నమ్మలేదు. ఇద్దరు ఆడపిల్లల తండ్రిగా ఆ ఫాదర్ ఫీలింగ్‌ను పేపర్ మీద పెట్టారని నాకు అనిపించింది. ఆ కథను నిమ్మకాయల ప్రసాద్ గారు విని ఎగ్జైట్ అయ్యారు. మేం చెప్పిన మార్పులు, చేర్పులతో ఆ కథను మాకు సుబ్బు ఇచ్చేశాడు. అప్పటికే సాయి బాధల్లో ఉన్నాడు. అందుకే పిలిచి ఈ కథను ఇచ్చాను. సాయి కుమార్ మంచి విజువల్స్ ఇచ్చారు. విజయ్ బుల్గానిన్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. మదర్ కారెక్టర్‌లో వాసుకి గారు జీవించారు. వాసుకి గారు, నరేష్ గారు చేసిన పర్ఫామెన్స్ చూసి డిస్ట్రిబ్యూటర్లు ఎమోషనల్ అయ్యారు. ఒరిస్సా నుంచి వచ్చిన నీలఖి అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తరువాత హీరో హీరోయిన్లు ప్రతీ ఒక్కరికీ గుర్తుండిపోతారు. అంకిత్ మంచి యాక్టర్ అని మరోసారి రుజువు అవుతుంది. సినిమాలో దమ్ముంది కాబట్టే.. ఈ రోజు ఇక్కడ మేం ఇలా ఎక్కువగా మాట్లాడుతున్నాం. 'బ్యూటీ' చాలా గొప్ప సినిమా. ప్రతీ తల్లిదండ్రులు చూడాల్సిన సినిమా. సెప్టెంబర్ నెల బాగా కలిసి వస్తోంది. ప్రస్తుతం 'లిటిల్ హార్ట్స్' బాగా ఆడుతోంది.. 'మిరాయ్' హిట్ అయింది.. ఇప్పుడు 'బ్యూటీ' వస్తోంది.. 'ఓజీ' ఎలా ఉండోబోతోందో నాకు తెలుసు.. మధ్యలో 'బ్యూటీ'ని చూడండి. ఆడపిల్లల గురించి పవన్ కళ్యాణ్ గారు చెప్పిన మాటలతో, యథార్థ సంఘటనలతో 'బ్యూటీ' కథను రాశారు.



సెప్టెంబర్ 19న థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

ఎస్‌కేఎన్ మాట్లాడుతూ .. 'సెప్టెంబర్ నెలలో 'లిటిల్ హార్ట్స్', 'మిరాయ్', 'కిష్కింధపూరి' ఆడుతున్నాయి. తరువాత 'బ్యూటీ' వస్తుంది.. ఆపై తుఫాన్ 'ఓజీ' వస్తుంది. మామూలు టికెట్ రేట్లతో సినిమాలు వస్తే జనాలు థియేటర్లకు వస్తున్నారని సినీ పెద్దలు గుర్తించాలి. 'బ్యూటీ' కథ నాకు చాలా ఇష్టం. జర్నలిస్ట్‌గా సుబ్బు గారు మా గ్రూపులో చాలా యాక్టివ్‌గా ఉండేవారు. ఆయనలాంటి వారు 'బ్యూటీ' లాంటి కథను చెప్పడంతో ఆశ్చర్య పోయాను. 'బ్యూటీ' కథ నా మనసుకి హత్తుకుంది. ప్రొడ్యూసర్స్ అంతా కూడా క్యాస్ట్ గురించి చూస్తారు.. కానీ ఆయన మాత్రం కంటెంట్‌లో టేస్ట్ చూస్తారు. విజయ్ పాల్ రెడ్డి గారు మంచి టేస్ట్ ఉన్న నిర్మాత. టైటిల్ మాత్రమే కాదు.. కథ కూడా ఎంతో బ్యూటీఫుల్‌గా ఉంటుంది. పిల్లలు అడిగిందల్లా కొనివ్వలేని పేరెంట్స్ పడే మథనం గురించి అద్భుతంగా చూపించారు. వర్ధన్ మేకింగ్ బాగుంది. అంకిత్ పర్ఫామెన్స్ నాకు చాలా ఇష్టం. నీలఖి ఒరిస్సా అమ్మాయి అయినా మన తెలుగు లెక్కే. 'బ్యూటీ'తో ఆమెకు మంచి బ్రేక్ రావాలి. 'బేబీ'తో మేం విజయ్ బుల్గానిన్‌కు లైఫ్ ఇవ్వలేదు.. ఆయన మ్యూజిక్ 'బేబీ'కి లైఫ్ ఇచ్చింది. విజయ్ ఎంత ఎదిగినా కూడా ఇంకా కాకినాడలోనే మ్యూజిక్ చేస్తున్నారు. వాసుకి గారిని చూస్తే ఎంతో డిగ్నిటీగా అనిపిస్తారు. ఆమె చేసిన పాత్రలన్నీ కూడా మన కుటుంబాల్లోని ఓ పాత్రలానే ఉంటుంది. నిమ్మకాయల ప్రసాద్ గారు జీ నుంచి ఎన్నో గొప్ప తెలుగు సినిమాల్ని తీసుకు వచ్చారు. నరేష్ గారు వాటర్ లాంటివారు. ఏ పాత్రలో అయినా ఆయన ఇట్టే ఒదిగిపోతారు. ఇప్పుడు అసిస్టెంట్‌గా పని చేసిన వారు నెక్ట్స్ సినిమాకి డైరెక్టర్ అవ్వాలని అనుకునే వారిలో మారుతి గారు, సుకుమార్ గారు ముందుంటారు. సెప్టెంబర్ 19న 'బ్యూటీ' చిత్రం రాబోతోంది. 18న పెయిడ్ ప్రీమియర్లు వేస్తున్నారు. అమీర్ పేట్ AAA లో నేను ఫ్రీ షో వేయిస్తాను. ఓ అమ్మాయి.. తన ఫ్యామిలీతో కలిసి వచ్చిన ఆ షోని చూడొచ్చు' అని అన్నారు.

హీరో అంకిత్ కొయ్య మాట్లాడుతూ .. 'వర్ధన్ గారికి మారుతి గారు రెండో అవకాశం ఇచ్చారు. సక్సెస్ లేనప్పుడు కూడా మారుతి గారు లాంటి వారు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తుంటారు. నన్ను నమ్మి నాకు ఇంత మంచి సినిమాను ఇచ్చిన మారుతి గారికి థాంక్స్. 'మారుతీనగర్ సుబ్రహ్మణ్యం' థియేటర్ విజిట్‌కు వెళ్తే.. 'తిమ్మరుసు', 'ఆయ్'లో చేసింది నువ్వేనా? అని అడిగారు. మంచి చిత్రాలు చేస్తున్నావ్ అంటూ ఆ పెద్దాయన అన్న మాటలు నాలో ఎంతో స్ఫూర్తిని నింపాయి. మంచి పాత్రలు, మంచి చిత్రాలు చేసుకుంటూ వెళ్తే.. ఆడియెన్స్ మనల్ని హీరోని చేస్తారని నాకు అర్థమైంది. 'బ్యూటీ' చిత్రం ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు. నా పేరు అంకిత్ కొయ్య.. ఇప్పుడిప్పుడే మార్కెట్లోకి వస్తున్న ప్రొడక్ట్.. కానీ మినిమం గ్యారెంటీ.. జర్నలిస్ట్‌గా ఉన్న సుబ్రహ్మణ్యం గారు ఈ కథను రాశారు. సెప్టెంబర్ 19న 'బ్యూటీ' చిత్రం రాబోతోంది. ఒక్కసారి వచ్చి సినిమా చూడండి.. నచ్చకపోతే సున్నా రేటింగ్ ఇవ్వండి.. నచ్చితే మాత్రం ప్రమోట్ చేస్తూ ముందుకు తీసుకెళ్లండి' అని అన్నారు.

డైరెక్టర్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాట్లాడుతూ .. ''బ్యూటీ' సినిమా ప్రతీ ఒక్కరినీ సీటులో కూర్చోబెడుతుంది. నాకు రెండో ఛాన్స్ ఇచ్చిన మారుతి గారు నాకు డెమీ గాడ్. నాకు నిమ్మకాయల ప్రసాద్ గారు గురువులాంటి వారు. సుబ్రహ్మణ్యం గారి కథ నాకు చాలా నచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అని కథ విన్న వెంటనే నిమ్మకాయల ప్రసాద్ గారు ముందుగా నమ్మారు. మా రైటర్స్, అంకిత్‌తో కలిసి ఓ ఐదు రోజులు పని చేసి పూర్తి స్క్రిప్ట్, కథను రెడీ చేశాను. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి గారికి మేం చేసిన మార్పులు చేర్పులు నచ్చాయి. ఓ హీరో ఓ మూవీని భుజానికి ఎత్తుకుని చేస్తే ఎలా ఉంటుందో.. బ్యూటీ అలా ఉంటుంది. ఈ సినిమాకు అంకిత్ చాలా కష్టపడ్డారు. విజయ్ బుల్గానిన్ పాటలు ఒకెత్తు అయితే.. ఆర్‌ఆర్ ఇంకో ఎత్తు. సినిమా చూసిన తరువాత విజయ్ ఇచ్చిన ఆర్‌ఆర్ అందరినీ కదిలిస్తుంది. సాయి కుమార్ ఇచ్చిన విజువల్స్ ఈ మూవీకి ప్రధాన బలం. ప్రతీ డీటైలింగ్‌ను చూపించాం. నా రైటర్స్ దేవ్, ప్రశాంత్ గారికి థాంక్స్. నరేష్ గారు కథకు, డైరెక్టర్‌కు సరెండర్ అవుతారు. వాసుకి గారు మన అందరి గుండెల్లో ఉండిపోయారు. నీలఖి చాలా బాగా నటించారు. సెప్టెంబర్ 19న రాబోతోన్న 'బ్యూటీ' చిత్రం అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల మాట్లాడుతూ .. 'వందల కోట్లు సంపాదించాలని వానరా సెల్యూలాయిడ్‌ను ప్రారంభించ లేదు.. మంచి చిత్రాల్ని నిర్మించాలని ఇండస్ట్రీలోకి వచ్చాను. నేను తీసిన గత చిత్రం కూడా మంచిదే. ఓటీటీలోకి వచ్చిన తరువాత ఆ విషయం తెలుస్తుంది. 'కన్నమ్మ' అనేది అంకిత్ పర్సనల్ సాంగ్ కాదు.. అది మా 'బ్యూటీ' చిత్రంలోనిది. 'బ్యూటీ'ని మీడియా వాళ్లు ఆడియెన్స్ వరకు రీచ్ చేయండి. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. సుబ్రహ్మణ్యం గారు ఇచ్చిన కథను వర్ధన్ గారు అద్భుతంగా తీశారు. మా కోసం వచ్చిన మారుతి గారు, ఎస్.కే.ఎన్ గారికి థాంక్స్. నరేష్ గారు, వాసుకి గారు, అంకిత్ గారు ఇలా అందరూ అద్భుతంగా నటించారు. సెప్టెంబర్ 19న 'బ్యూటీ' చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

నటుడు వీకే నరేష్ మాట్లాడుతూ .. 'తెలుగు సినీ చరిత్రలో దాసరి గారి టీం నుంచి ఎక్కువ మంది దర్శకులు ఇండస్ట్రీలోకి వచ్చారు. మళ్లీ ఇప్పుడు మారుతి గారి టీం నుంచి ఎక్కువ మంది దర్శకులు వస్తున్నారు. ఆయన చరిత్రలో నిలిచిపోతారు. 'భలే భలే మగాడివోయ్' సినిమాకు మొదటి సారిగా మారుతి గారితో పని చేశాను. ఆ తరువాత మళ్లీ నాకు కామెడీ చిత్రాలు వచ్చాయి. ఎస్.కే.ఎన్ గారు అద్భుతమైన సినిమాలు నిర్మిస్తున్నారు. సుబ్బు, సాయి, వర్ధన్ ఈ సినిమాకు సూర్యచంద్రులు. ప్రతీ ఇంట్లో జరిగే కథను అద్భుతంగా మలిచారు. ప్రతీ ఫ్రేమ్‌ను అద్భుతంగా తీశారు. కథ చెప్పినప్పుడే ఎంతో ఇన్‌స్పైర్ అయ్యాను. మ్యూజిక్, సినిమాటోగ్రఫీ ఈ మూవీకి రెండు కళ్లు. మ్యూజిక్ అందరినీ ఆకట్టుకుంది. ఆర్‌ఆర్ చూసిన తరువాత నాకు గూస్ బంప్స్ వచ్చాయి. సాయి కుమార్ విజువల్స్ అదిరిపోయాయి. ప్రతీ ఎమోషన్‌ను లైటింగ్ ద్వారానే చూపించాడు. ఈ మూవీలో నటించడం నాకు గర్వకారణం. నీలఖిని చూసిన తరువాత ఈ మూవీ హిట్ అని అనిపించింది. వాసుకి ఇంటెలిజెంట్ యాక్టర్. అంకిత్‌ను ఈ మూవీలో చూసి సర్ ప్రైజ్ అవుతారు. పాత్రని నటనతో చింపేశాడు. 'బ్యూటీ' కన్నులపండుగగా ఉంటుంది. ఈ మూవీ ఎమోషన్స్‌తో పాటు ఎంటర్టైన్మెంట్ ఇస్తుంది. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి గారికి సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉంది. సెప్టెంబర్ 19న బ్యూటీ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.

నటి వాసుకి మాట్లాడుతూ .. 'నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన 'బ్యూటీ' టీంకు థాంక్స్. తొలిప్రేమ నుంచి ఇప్పటి వరకు నాకు నచ్చిన పాత్రలు, కథల్ని మాత్రమే ఎంచుకుంటూ వచ్చాను. ఈ 'బ్యూటీ' కథ నా మనసుని హత్తుకుంది. కథ విన్న వెంటనే మా నాన్న, నా భర్త గుర్తుకు వచ్చారు. తల్లిదండ్రులతో కలిసి పిల్లలు చూడాల్సిన చిత్రమిది. కుటుంబంలో చిన్న చిన్న గొడవలు ఉంటే.. ఈ మూవీని చూస్తే అవన్నీ సమసిపోతాయి. నరేష్ గారిలో మా నాన్న గారిని చూసుకున్నాను. ఆయన నన్ను సెట్స్‌లో అంత బాగా చూసుకునేవారు. 'బ్యూటీ' లాంటి చిత్రంలో నటించినందుకు గర్వంగా, సంతోషంగా, ఆనందంగా ఉంది. టీనేజ్ పిల్లలు ఈ మూవీని కచ్చితంగా చూడాలి. సమాజానికి ఎంతో విలువైన సందేశాన్ని ఇచ్చేలా ఈ చిత్రం ఉంటుంది. ప్రజెంట్ ట్రెండ్‌కి సరిపడే సినిమా అవుతుంది' అని అన్నారు.

హీరోయిన్ నీలఖి మాట్లాడుతూ .. 'మేం తెలుగు వాళ్లమే. కానీ ఒడిస్సాలో సెటిల్ అయ్యాం. తెలుగు కల్చర్ నాకు కొత్తేమీ కాదు. నాకు 'బ్యూటీ' మొదటి చిత్రం. ఇందులో నేను అలేఖ్య పాత్రను పోషించాను. నా పాత్రలో చాలా ఎమోషన్స్ ఉంటాయి. నాకు అర్థమయ్యేలా చెప్పి నటించేలా చేసిన వర్ధన్ గారికి థాంక్స్. నరేష్ గారు, వాసుకి మేడం, అంకిత్ గారు నాకు ఎంతో సహకరించారు. సెప్టెంబర్ 19న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

నిమ్మకాయల ప్రసాద్ మాట్లాడుతూ .. ''బ్యూటీ' సినిమాను ముందుగా మీడియా చూడండి. మీరే ఎలా ఉందో ఆడియెన్స్‌కి చెప్పండి. ఈ మూవీ చాలా గొప్పగా వచ్చింది. జీ స్టూడియోలో ఇదే నా చివరి చిత్రం. సుబ్బు కథ చెబుతుంటే.. ఇంటర్వెల్‌కే క్లైమాక్స్‌లా అనిపించింది. సగం కథ విని ఓకే చెప్పాను. ఇంటర్వెల్ చూసిన తరువాత ఆడియెన్‌కి కచ్చితంగా తమ తండ్రి గుర్తుకు వస్తారు. క్లైమాక్స్ తరువాత కచ్చితంగా మీ తండ్రికి ఫోన్ చేస్తారు. డైరెక్టర్, డీఓపీ లవర్స్ అయితే సినిమా ఎంత బాగా వస్తుందో 'బ్యూటీ' ఉదాహరణ. డైరెక్టర్ వర్ధన్, డీఓపీ సాయి ఈ మూవీని అద్భుతంగా తీశారు. నీలఖి చాలా బాగా నటించారు. వాసుకి గారిని మళ్లీ ఇలా చూడటం ఆనందంగా ఉంది. అంకిత్ గారు చాలా చక్కగా నటించారు. నరేష్ గారితో మా జర్నీ కొనసాగుతూనే ఉంటుంది. సెప్టెంబర్ 19న 'బ్యూటీ' చిత్రాన్ని చూడండి. ఏ ఒక్కరినీ నిరాశ పర్చదని మాత్రం కచ్చితంగా చెప్పగలను' అని అన్నారు.

కథ, స్క్రీన్ ప్లే రైటర్ ఆర్.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ .. 'నన్ను నమ్మిన మా మెంటర్ మారుతి గారికి థాంక్స్. నేను జర్నలిస్ట్‌గా పని చేసినప్పుడు టీనేజ్ అమ్మాయిలు ఇంట్లోంచి పారిపోయే కేసులు ఎక్కువగా చూశాను. అదే పాయింట్‌ను మారుతి గారికి చెప్పాను. ఆ తరువాత నిమ్మకాయల ప్రసాద్ గారికి వినిపించమని చెప్పారు. కథ సగం విన్న వెంటనే ఆయన ఓకే చెప్పారు. ఈ కథకి సంక్లిష్టత, సంఘర్షణను మారుతి గారు అద్భుతంగా యాడ్ చేశారు. నరేష్ గారు ఎప్పుడూ పోషించనటువంటి పాత్రను పోషించారు. మారుతి గారు ఇప్పటి వరకు దాదాపు 15,16 మంది డైరెక్టర్లు, రచయితలకు అవకాశం ఇచ్చారు. ఇది ఆల్ టైం రికార్డ్. సాయి కుమార్ మంచి విజువల్స్ ఇచ్చారు. అంకిత్ అద్భుతంగా నటించారు. నీలఖి కూడా చక్కగా నటించారు. వాసుకి గారిని ఇందులో చూడటం ఆనందంగా ఉంది. విజయ్ పాల్ రెడ్డి గారికి కథ చెప్పిన వెంటనే ఓకే చేశారు. విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అంటే ఓ మత్తులాంటిది. సెప్టెంబర్ 19న 'బ్యూటీ' చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బి.ఎస్ రావు మాట్లాడుతూ .. ''బ్యూటీ' కోసం పని చేస్తూ పర్సనల్ లైఫ్‌ని కూడా మర్చిపోయాను. వైజాగ్ ఎండల్లో అందరం కష్టపడి పని చేశాం. సినిమా చూసిన తరువాత రెగ్యులర్ సినిమా, రెగ్యులర్ స్టోరీలా మాత్రం అనిపించలేదు. మా నిర్మాత విజయ్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా 'బ్యూటీ'ని నిర్మించారు. సెప్టెంబర్ 19న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ .. 'మారుతి గారు ఫోన్ చేసి ఓ కథ వినమని అన్నారు. నచ్చితేనే చేయమని అన్నారు. నచ్చితే కాదు.. మీరు చెబితే చేస్తాను అని మారుతి గారితో అన్నాను. 'బ్యూటీ' కథ విన్న వెంటనే చాలా నచ్చింది. నాకు ఇందులో ఛాన్స్ ఇచ్చిన నిర్మాత విజయ్ గారికి థాంక్స్. నరేష్ గారు, వాసుకి గారు, అంకిత్, నీలఖి అందరూ అద్భుతంగా నటించారు. సెప్టెంబర్ 19న రాబోతోన్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

నటుడు నితిన్ ప్రసన్న మాట్లాడుతూ .. 'నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన వర్ధన్ గారికి థాంక్స్. మాకు సపోర్ట్ చేసిన మారుతి గారికి ధన్యవాదాలు. నీలఖి పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం వస్తుంది. వాసుకి గారి పర్ఫామెన్స్ గురించి అందరూ గొప్పగా చెబుతుంటారు. మంచి కంటెంట్‌తో సినిమాను ఇస్తే ఆడియెన్స్ హిట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే మా బ్యూటీ చిత్రాన్ని కూడా పెద్ద హిట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

జీ స్టూడియోస్ ప్రతినిధి దివ్య మాట్లాడుతూ .. 'మంచి కథతో 'బ్యూటీ' రాబోతోంది. అందరూ చూడవల్సిన చిత్రం. ఈ మూవీ సెప్టెంబర్ 19న రాబోతోంది. మాకు సపోర్ట్ చేసిన మారుతి గారికి, ఇక్కడకు వచ్చిన ఎస్.కే.ఎన్ గారికి థాంక్స్' అని అన్నారు.

కెమెరామెన్ సాయి కుమార్ మాట్లాడుతూ .. 'నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన మారుతి గారికి థాంక్స్. రైటర్ సుబ్రహ్మణ్యం గారు నాకు, వర్ధన్ గారికి ఒకే సారి చెప్పారు. వర్ధన్, నేను కలిసి కష్టపడి బాగానే సినిమా చేశామని పిస్తోంది. నరేష్ గారు మాకు ఎంతో సపోర్ట్ చేశారు. అంకిత్, నీలఖి, వాసుకి గారు అందరి సహకారం మర్చిపోలేను. మిగతాది అంతా కూడా సక్సెస్ మీట్‌లో మాట్లాడతాను' అని అన్నారు.

ఆర్ట్ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ .. 'నాకు అవకాశం ఇచ్చిన మారుతి గారు, సుబ్బు గారికి, వర్ధన్ గారికి థాంక్స్. 'బ్యూటీ' అని చెప్పి వైజాగ్‌లో తిప్పి తిప్పి మా బ్యూటీని తగ్గించేశారు. అంకిత్ గారితో కలిసి 'మారుతీనగర్ సుబ్రహ్మణ్యం' అంటూ హిట్ కొట్టాను. విజయ్ బుల్గానిన్‌తో 'బేబీ' అంటూ హిట్ కొట్టాను. మళ్లీ ఇప్పుడు 'బ్యూటీ'తో హిట్ కొడతాను' అని అన్నారు.

లిరిక్ రైటర్ సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ .. ''బ్యూటీ' చిత్రంలోని పాటలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. మారుతి గారి వల్లే ఈ మూవీకి పాటలు రాశాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన ఆయనకు థాంక్స్. సుబ్బు చెప్పిన కథ విన్నాక.. ఇందులో చాలా ప్రేమ ఉందని అర్థమైంది. అదేంటో సెప్టెంబర్ 19న తెలుస్తుంది' అని అన్నారు.

బ్యూటీ చిత్ర రైటర్ దేవ్ మాట్లాడుతూ .. ''బ్యూటీ' కథ మన అందరికీ తెలిసిన కథే.. అయినా మన అందరం తెలుసుకోవాల్సిన కథ. అబ్బాయే ప్రపంచం అనుకుని బతికే అమ్మాయి.. అమ్మాయే తప్పా వేరే ప్రపంచం లేదు అనుకుని బతికే నాన్న.. ఇదొక ముక్కోణపు ప్రేమ కథ.. భూమి, సూర్యుడు, చంద్రుడు మధ్య జరిగే ప్రేమ కథలా ఈ బ్యూటీ చిత్రం ఉంటుంది' అని అన్నారు.

బ్యూటీ చిత్ర రైటర్ ప్రశాంత్ మాట్లాడుతూ .. 'రైటర్‌గా ఇది నాకు మొదటి చిత్రం. నేను మారుతి టీం నుంచి వచ్చాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మారుతి గారికి థాంక్స్' అని అన్నారు.

# క్రమశిక్షణే ఎవరికైనా "లక్ష్మణరేఖ"

## "లక్ష్మణరేఖ" గోల్డెన్ జూబిలీ వేడుకలో మురళీ మోహన్ – జయసుధ

గోపాలకృష్ణ దర్శకత్వంలో మురళీమోహన్ – జయసుధ జంటగా నటించిన "లక్ష్మణ రేఖ" చిత్రం విడుదలై 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుక నిర్వహించారు. చిత్ర దర్శకుడు గోపాలకృష్ణ, మురళీమోహన్, జయసుధలతోపాటు ఈ చిత్రానికి కో డైరెక్టర్ గా పని చేసిన రాజేంద్రప్రసాద్ లను ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరంతా 50 ఏళ్ళు వెనక్కి వెళ్ళి, అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. క్రమశిక్షణ, అంకితభావాలను లక్ష్మణరేఖలుగా మలచుకుని ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు రామసత్యనారాయణను అభినందించారు. సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ వేడుకలో సీనియర్ దర్శకులు ధవళ సత్యం, పి.ఎన్. రామచంద్రరావు, తెలుగు నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్, ఫిలిం నగర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కాజా సూర్యనారాయణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులు సురేష్ కొండేటి, ధీరజ అప్పాజీ పాల్గొన్నారు!!



# భద్రకాళి లాంటి పొలిటికల్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రాలేదు

హీరో విజయ్ ఆంటోనీ 'మార్గన్' విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రామాంజనేయులు జవ్వాజీ విలేకరుల సమవేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

### బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో రావడం ఎలా అనిపిస్తుంది?

–విజయ్ ఆంటోనీ గారు నేను ఎప్పటినుంచో మంచి మిత్రులం. విజయ్ ఆంటోనీ ఫిలిం ఫ్యాక్టరీ, మా బ్యానర్ సర్వంత్ రామ్ క్రియేషన్స్ కలిపి కొన్ని మూవీస్ చేయాలని ప్రయాణం మొదలుపెట్టాం. మార్గాన్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు భద్రకాళి సెప్టెంబర్ 19 రిలీజ్ కాబోతుంది.

–ఇటీవలే బూకి అనే సినిమాని మొదలుపెట్టాం. మలయాళం లో ఒక సినిమా చేస్తున్నాం. అది చివరి దశకు వచ్చింది. మా రెండు బ్యానర్స్ లో ఇంకొన్ని సినిమాలు కూడా చర్చల్లో ఉన్నాయి. త్వరలోనే వాటి గురించి అనౌన్స్ చేస్తాం. బిచ్చగాడు డైరెక్టర్ శశి, విజయ్ ఆంటోని గారి కాంబినేషన్లో ఒక భారీ ప్రాజెక్టు ఉంటుంది. తొందరలో అది అనౌన్స్ చేస్తాం. మేము విజయ్ ఆంటోని గారు కలవడం వల్ల బ్యాక్ టు బ్యాక్ సినిమాలో చేస్తున్నాము. మా నుంచి వరుసగా సినిమాలు రాబోతున్నాయి.

### భద్రకాళి ఎలా మొదలైంది?

–డైరెక్టర్ అరుణ్ ప్రభు గారు కథ చెప్పారు. చాలా బాగుంది. డైరెక్టర్ గారు అంతకుముందు తీసిన రెండు సినిమాలు కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. భద్రకాళి సినిమాకి అరుణ్ బాబు గారు ఒక బ్యాక్ బోన్. ఈ సినిమాలో మంచి ఎంటర్టైన్మెంట్ తో పాటు ప్రేక్షకులను ఆలోచింపచేసే అంశాలు కూడా ఉన్నాయి. సినిమా అంత అద్భుతానికి రావడానికి కారణం డైరెక్టర్ గారి విజన్.

–సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఇది విజయ్ ఆంటోనీ గారికి 25వ సినిమా అవ్వడం కూడా కలిసి వచ్చింది. మంచి బడ్జెట్ అద్భుతమైన కంటెంట్ తోవస్తున్న సినిమా ఇది. తమిళ్ తెలుగు కన్నడ హిందీలో ఒకేసారి రిలీజ్ చేస్తున్నాం.

–సినిమాకి భద్రకాళి అనే టైటిల్ పెట్టాము. సరిగ్గా దసరా నవరాత్రులు



సమయంలోనే ఈ సినిమా రావడం కలిసి వచ్చిందని మార్గాన్ సినిమాని రిలీజ్ చేసిన మా డిస్ట్రిబ్యూటర్స్ చెప్పారు. మార్గన్ కంటే ఈ సినిమాకి 20% థియేటర్స్ పెరిగే అవకాశం ఉందని కూడా అన్నారు. వారు ఆ మాట చెప్పడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

### ట్రైలర్ చూస్తే ఇదొక పొలిటికల్ థ్రిల్లర్ అనిపిస్తుంది? కథ ఎంత డిఫరెంట్ గాఉంటుంది?

–పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో చాలా సినిమాలు వచ్చాయి కానీ ఈ సినిమాలో హీరో గారు చేసిన క్యారెక్టర్ తో ఇప్పటివరకు ఎలాంటి సినిమా రాలేదు. చాలా డిఫరెంట్ క్యారెక్టర్. ఇలాంటి హీరో క్యారెక్టర్ తో ఇప్పటివరకు సినిమా రాలేదు.<

–సినిమాలో చాలా మంచి స్ట్రాంగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఆడియన్స్ కి డెఫినెట్గా కనెక్ట్ అవుతాయి. సమాజంలో జరుగుతున్న విషయాల్ని బేస్ చేసుకుని తీసిన సినిమా. అందరూ పర్సనల్ గా కనెక్ట్ అవుతారు.

### ఫస్ట్ కాపీ చూసిన తర్వాత మీ ఫీలింగ్ ఏమిటి?

–చాలా ఆనందంగా అనిపించింది. మేము ఊహించిందని కంటే సినిమా అద్భుతంగా వచ్చింది. సినిమా మొదలైన రెండు నిమిషాల్లోనే ప్రేక్షకులు కథలో లీనమైపోతారు. విజయ్ గారి క్యారెక్టర్స్ అన్నీ నేచురల్ గా ఉంటాయి. ఇందులో కూడా తన పాత్ర ఆడియన్స్ కి చాలా కనెక్ట్ అవుతుంది.

–పెద్ద బడ్జెట్ తో తీసిన సినిమా ఇది. డైరెక్టర్ గారి విజన్ కి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సపోర్ట్ చేశాం. డైరెక్టర్ గారికి క్రియేటివ్ గా ఫ్రీడమ్ ఇచ్చాము.

### భద్రకాళిలో హైలెట్స్ గా ఉండే ఎలిమెంట్స్ ఏమిటి?

–చాలా గ్రిప్ ఉన్న స్టోరీ ఇది. ఇందులో ప్రతి సీన్ ఆడియన్స్ ని హత్తుకుంటుంది. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎక్కడ కూడా బోర్ కొట్టదు.

–విజయ్ ఆంటోని గారు ఈ సినిమాకి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సాంగ్స్ కి చాలా మంచి రీచ్ వచ్చింది. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

### వరుసగా సినిమాలు చేయడానికి మార్గన్ విజయం మీకు జోష్ ఇచ్చిందా?

–మార్గాన్ కి ముందు దాదాపు 11 సినిమాలు చేశాను. తమిళ్లో చాలా పెద్ద లెవెల్లో డిస్ట్రిబ్యూషన్ చేశాం. అయితే కోవిడ్ తర్వాత కొంచెం గ్యాప్ వచ్చింది. తర్వాత విజయ్ ఆంటోనీ గారితో రీ కనెక్ట్ అవడంతో మళ్లీ సినిమాల వరుసగా చేయాలని ప్లాన్ చేశాం.

### తెలుగులో చేస్తున్న సినిమాలు ఉన్నాయా?

–తెలుగులో సత్యదేవ్ గారితో ఫుల్ బాటిల్ అనే సినిమా చేస్తున్నాం. అది కంప్లీట్ అయి రెడీగా ఉంది. నవంబర్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756